ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఫిబ్రవరి 01, 2009

39281

రాగ మాంత్రికుడు జగన్మోహనుడు

హ్యాపీ బర్త్‌డే

(2009 ఫిబ్రవరి -1 నుంచి
2009 ఫిబ్రవరి -7 వరకు)

టి. నిహారిక
4 సం॥
ఎస్తెరా-రాంచందర్
ఆరుట్ల-రంగారెడ్డి

ఎన్.నిఖిత
6సం॥, ఫిబ్రవరి-1
సంతోష-వెంకటేష్
ఆరుట్ల-రంగారెడ్డి

వై.శ్రీజా చౌదరి
9సం॥, ఫిబ్రవరి-7
మాధవి-రవీందర్
బోధులబండ-ఖమ్మం

ఆర్.మార్యు విశాల్
9సం॥ ఫిబ్రవరి-1
రెజీనా-వాసు
మల్కాజిగిరి-హైదరాబాద్

జె. కార్తీక్
2సం॥, ఫిబ్రవరి-2
లక్ష్మీప్రసన్న-
సత్యనారాయణ
ఖమ్మం

ధనుశ్రీ
1సం॥, ఫిబ్రవరి-4
మాణిక్యమ్మ-సతీష్
శ్రీ శ్రీనగర్

జయశ్రీ
1సం॥ ఫిబ్రవరి-5
నిర్మల-పి.వి.సురేష్‌రాజు
రాజమండ్రి-తూ॥గో॥

రమ్య
3సం॥,ఫిబ్రవరి-2006
చంద్రకళ-ఆదినారాయణ
పిండిప్రోలు-ఖమ్మం

ఎం. సహజ
4సం॥,ఫిబ్రవరి-2005
సునీత-చంద్రమోహన్
కుషాయ్‌గూడ-హైదరాబాద్

నికిత్
1సం॥,ఫిబ్రవరి-2008
సుజాత-రవి
వరంగల్‌క్రాస్‌రోడ్డు
-ఖమ్మం

మనలో మాట

కథానిలయం శ్రీకాకుళం

ముగ్గురు వంటగాళ్ల కథ

ముగ్గురు వంటగాళ్లు ఓ బక్కచిక్కిన మనిషిని చుట్టుముట్టారు.

తెల్లారిన దగ్గర్నుంచి- ముగ్గురూ మూడు వేపులనుంచీ ఊదరగొట్టడం మొదలెట్టారు. రకరకాల వంటల గురించి వర్ణించారు. ఘుమాయించే హామీలిచ్చారు. మాటలతో తాళింపు అనుభూతి కలిగించారు. తిండానికి రమ్మన్నట్టే ఆహ్వానించారు. మధ్యలో ఒకరినొకరు తిట్టుకున్నారు.

'ఇన్నాళ్లూ ఆ 'చేతి'వంట తిని ఎంత నీరసించి పోయావో..' అని ఒకరి సానుభూతి! 'నా వంటవల్లే ఇంకా బతికున్నాడు... నీ తొమ్మిదేళ్ల హయాంలో బక్కచిక్కిపోయినోణ్ణి బాగుచేయడం నా 'హస్త'వాసి వల్లే సాధ్యమైంది.' అని ఇంకొకరి సొంత కితాబు. 'ఇంకా ఎన్నాళ్లీ పాత వంటలు? మేం కొత్త వంటలు రుచి చూపిస్తాం.' అని మరొకరి మురిపింపు. మధ్యలో 'నువ్వే నా ప్రాణం', 'నువ్వు లేక నేను లేను', 'నాతోనే నువ్వు' లాంటి సినిమా డైలాగులూ. బక్క మనిషికి అంతా అయోమయంగా ఉంది. ఉక్కిరిబిక్కిరిగా ఉంది.

వంటగాళ్ల వాదనలూ, వాగ్దానాలూ సాగిపోతూనే ఉన్నాయి.

'మేము మడమ తిప్పం. మాట తప్పం. ఇప్పటికే అన్నీ వడ్డించేశాం. ఇంకా వండడానికి, వడ్డించడానికి ఏముందో చెప్పండి. 105 రూపాయలకే నిత్యావసర వస్తువులన్నీ ఇస్తున్నాం. సగం రోజులు పస్తులు లేకుండా చేస్తున్నాం. మా వంటకు మించిన వంట ప్రపంచంలోనే ఎక్కడా లేదని మనవి చేస్తున్నాం. రా.. మా వంటనే మళ్లీ ఆరగించు. మమ్మల్ని ఆదరించు.' .... ఒక వంటగాడి అర్థింపు.

'వండి వార్చడంలో మాది తొమ్మిదేళ్ల అనుభవం. దేశవిదేశాల ప్రశంసలు అందుకున్నాం. అతిచౌకగా లేదా పూర్తి ఉచితంగా వంట చేసి చూపిస్తాం. ఆ విధంగా అందరికీ వండి వడ్డిస్తాం. అవతలివాళ్లు ఏది ఎంతకు చేస్తామంటే - మేము దానిని అందులో సగానికే అందిస్తాం. వాళ్లు సగానికిస్తే మేం ఉచితంగా ఇస్తాం. ఇది 'మహా'వకాశం. అచ్చంగా మీకోసం.' ... మరో వంటగాడి ఊరింపు.

'ఎప్పుడూ పాత వంటలేనా? మేము వంటలో 'మార్పు' తెస్తాం. కొత్తకొత్తగా వండుతాం. కొసరికొసరి వడ్డిస్తాం. కుటుంబ సభ్యులతో క్యాటరింగ్ మా ప్రత్యేకత. వంటింటి సరుకులన్నీ వంద రూపాయలకే అందిస్తాం. ఇంటింటికీ ఇలా కొత్త స్వర్గాన్ని దించేస్తాం.' ... ఇది కొత్త వంటగాడి కొనసాగింపు.

•••

వంటగాళ్ల కబుర్లతో బక్క మనిషికి నోరూరింది. రెండ్రోజులుగా భోంచేయని విషయం గుర్తొచ్చింది. ఆశగా వాళ్ల వేపు చూడబోతే- 'ఎన్నికలు అవ్వనీ. అప్పుడు చూపిస్తాం మా తడాఖా' అన్నారు. సరే.., అప్పటిదాకా కలో గంజో తాగి బతకాలి కదా. బజారుకెళ్లి బియ్యం కొనబోతే- కిలో రూ.26. గంజిలో నంజుకని ఉల్లిపాయ అడగబోతే- కేజీ రూ.24. వెనక్కి తిరిగి చూస్తే వంటగాళ్లు లేరు! ఇంకెక్కడో ఉపన్యాసం ఇవ్వడంలో బిజీగా ఉన్నారు!

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
చిన్న కథ	...	4
మంచి పుస్తకం	...	5
చూద్దామా	...	6
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
కథ	...	14
కవిత్వమ్	...	17
అట్టమీది కథ	...	18
క్రైమ్ కథ	...	22
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

ఆరోగ్యం ...9
సైనస్ తలనొప్పి

సినిమా ...16
గుండుకు ఓకే!

సమ్‌థింగ్ స్పెషల్ ...21
మట్టి బతుకుల్లో బొమ్మల వెలుగులు



వీచిక ...23
చాపలా చుట్టుకునే స్క్రీన్లు రానున్నాయోచ్



ఆకట్టుకున్న అమెజాన్ రహస్యాలు

జనవరి 18 ఆదివారం అనుబంధం, స్నేహలో ప్రచురించిన అట్టమీది కథ అమెజాన్ అరణ్యం (రెయిన్ ఫారెస్ట్)లో అనేక అద్భుత రహస్యాలు తెలియజేశారు. ముఖ్యంగా అమెజాన్‌లో మూడు వేల రకాల పండ్లు పండటం విశేషం. వివిధ రకాల గింజలతో, మొక్కలతో మూలికల వైద్యం చెయ్యడం గమనార్హం. డార్ట్ కప్ప చూడడానికి చక్కగా ఉంది. కానీ మనిషి రక్తాన్ని పీల్చి చంపేంత విషం ఉన్న ఈ జాతికప్పల గురించి... ఇంకా అనేక జంతువుల గురించి ఈ వ్యాసంలో చాలా చక్కగా వివరించారు. 'చుద్దామా'లో దేశ రాజధాని ఢిల్లీ, ఆగ్రా గురించిన విశేషాలు తెలిపారు. ఔరంగజేబు నివాసమున్న రాజమందిరాలు, ముత్యాల మసీదు వంటి పలు చారిత్రాత్మక ప్రదేశాల గురించి తెలియచేశారు. అమెరికాలో పిల్లల ఆలనా పాలనా చూసుకునే నానీల గురించి చదివి ఆశ్చర్యపోయాం. అక్కడ పిల్లల్ని బాగా చూసుకునేవారికోసం ఇంటర్వ్యూలు చేసి ఎంపిక చెయ్యడం చాలా సరదాగా అనిపించింది. చివరిపేజీలో చేతులు లేకపోయినా, విజయాలు సాధించవచ్చని నిరూపించిన విదేశీయుల గురించి చదివి అభినందించకుండా వుండలేకపోయాం. పాదాలతో డ్రైవింగ్ చేసి సత్తా చూపించిన ఇద్దరికి, ఇంత చక్కనైన దృశ్యం చూపించిన స్నేహకు అభినందనలు.

అనుపోజు
సంతోషినాగరాజు, రాజీవ్ నగర్, కాలనీ విజయనగరం.

నిజంగానే వైకల్యం ఓడిపోయింది

ఈవారం అట్టమీదికథగా 'అవనిపై అద్భుతం అమెజాన్ అరణ్యం' విశ్లేషణాత్మకంగా ఉంది. చుద్దామా ద్వారా ఆగ్రా అందాలను సందర్శించగలిగాం. 'వైకల్యం ఓడిపోయింది' అంశం చదువుతుంటే, మనోస్థైర్యం ముందు వైకల్యం ఎపుడూ విఫలమౌతూనే ఉంటుందని మరోసారి రుజువైందనిపించింది. బాలనేస్తాలలో 'చిత్రంలో విచిత్రం' అంటే మాకెంతో ఇష్టం! సుమేరా ఫిర్దోస్ అందించిన... శాంతి సుందరరాజన్ విశేషాలు కంటతడి పెట్టించాయి. తన విశిష్ట వ్యక్తిత్వంతో, పోరాట పటిమతో... కొత్త అవతారమెత్తి అంతర్జాతీయ స్థాయిలో వెలిగిపోతున్న ఈమెకు ఖాన్ వంటి మంత్రివర్యుల సహకారం అందటం కాస్త ఊరటగా కనిపించింది. మనలోమాట 'ఇంతకీ తల తిరుగుడు రోగం పందికా? ప్రతి వింతకీ బ్రహ్మరథం పట్టే ప్రజలకా?'

నేమాన సుభాష్ చంద్రబోస్.

అన్యాయం

అథ్లెట్ శాంతి సుందరరాజన్ కథ కంట తడిపెట్టించింది. నిజంగా పాపం అనిపించింది. కేవలం ఒక మెడల్ కోసం లింగమార్పిడి చేయించుకుందంటూ వ్యాపించిన వదంతులు చదువుతుంటేనే మనకు ఇంత బాధగా వుందే! మరి శాంతికి ఇంకెంత బాధ కలిగించాయో ఊహించడానికే సాధ్యం కావడంలేదు. ఒక పేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో అథ్లెట్ అయి చివరకు సాధించింది ఈ వదంతులంటే మనసు చివుక్కుమంటుంది. ప్రభుత్వమే ఆమెకు ఏదో ఒకరకంగా న్యాయం చేయాలి. భవిష్యత్‌లో మరిన్ని మెడల్స్ సాధించిపెట్టే చిన్నారులకు ఆమెతో శిక్షణ ఇప్పించాలి.

సారథి, విశాఖ.

వైకల్యం శరీరానికే

రంగుల పేజీలో ఇచ్చిన వికలాంగుల సాహసకృత్యాల గురించి చదివాక నోట మాట రాలేదంటే నమ్మండి. అసలు అన్ని అవయవాలు బాగున్న మనలాంటి వారు సైతం ముక్కున వేలేసుకునేలా కారు నడపడం, విమానం నడపడం అంటే మాటలా! దానికి ఎంతో కృషి, పట్టుదల, దృఢనిశ్చయం కావాలి. అవన్నీ వారిద్దరిలోనూ పుష్కలంగా



వున్నాయి. అందుకే ఆ విజయాలు సాధించగలిగారు. వీరు వికలాంగులకే కాదు మనలాంటి వారికీ ఆదర్శప్రాయులే.

వసుధ, చీరాల.

మనలోమాట బావుంటోంది

ప్రతివారం ఇస్తున్న మనలోమాట బావుంటోంది. ప్రతివారం తప్పకుండా ఈ శీర్షిక చదువుతున్నాం. చక్కగా సున్నితంగా, హాస్యంగా మొట్టికాయలు వేస్తున్నారు. కొన్నిసార్లు రాజకీయంగానూ మొట్టుతున్నారు. సామాజికాంశాలనూ సరళంగా ఇస్తున్నారు. ఏదైతేనేం సామాన్య పాఠకులకు సైతం సులభంగా అర్థమయ్యేరీతిలో ఇస్తున్నందుకు చాలా చాలా సంతోషం. ముందు ముందు కూడా ఈ శీర్షికను మరింత పంచ్‌తో అందిస్తారని ఆశిస్తూ... మీ ప్రియపాఠకులు

వై.సరళ,
పాండురంగారావు, మాధవి, విమల, కుమార్, సత్తెనపల్లి.

నేను మాత్రమే

(ఇంటర్వ్యూ జరుగుతోంది)

ఆఫీసర్: ఇతరులు చెయ్యలేనిది. నువ్వు మాత్రమే చెయ్యగలిగింది ఏదైనా వుందా?

వ్యక్తి: వుంది సార్! నేను రాసింది నేను మాత్రమే చదవగలను. మరెవరి తరం కాదు.

లిస్ట్

రాణి: నిజం చెప్పు రాకేష్! నువ్వు నన్ను మాత్రమే ప్రేమించావా? లేక మరెవరినైనా....!

రాకేష్: నీమీద ఒట్టు రాణీ! నిన్ను మాత్రమే ప్రేమించా. నిన్నే లిస్ట్ మొత్తం ఒక సారి చెక్ చేసుకున్నా.

వృద్ధాప్యం

రోగి: డాక్టర్! నా కుడిచెయ్యి విపరీతంగా నొప్పెడుతోంది. ఎందువల్ల?

డాక్టర్: మరేం దిగులు పడకు! ముసలి వయసు కదా అలాగే వుంటుంది.

రోగి: మరి నా ఎడమ చెయ్యి కూడా ముసలిదేకదా డాక్టర్. మరి అదెందుకు నొప్పి పుట్టడం లేదు?

చద్ది కంపు

వ్యక్తి: ఛీ! చికెన్ చద్ది కంపు కొడుతోంది. ఇలా ఎవరైనా తింటారా! మీ మేనేజర్ని పిలువ్!

వెయిటర్: ఆయనను పిలవడం వల్ల పెద్దగా ప్రయోజనం ఏం లేదుసార్. ఎందుకంటే ఆయన కూడా దాన్ని తినలేదు.

పెన్ను మింగేస్తే...

తండ్రి: (గాబరాగా) డాక్టర్! మా అబ్బాయి నా పెన్ను మింగేశాడు. ఏం చేయాలో పాలుబోవడం లేదు...

డాక్టర్: మరేం కంగారుపడకండి. నేను వచ్చే వరకు పెన్సిల్, రబ్బరు వాడండి.

ఫీజు

(ఓసారి ఒక లాయర్ పెంపుడు కుక్క ఒకటి మటన్ షాపులో దూరి ఓ మేకపిల్లను లాక్కెళ్లి తినేసింది)

షాపు యజమాని: ఏవండోయ్ లాయరు గారూ! మీ కుక్క నా కొట్లోబడి వేటను తీసుకెళ్లింది. దానికి నష్టపరిహారంగా ఎంత తీసుకోవచ్చంటారు?

లాయరు: ఓ వెయ్యి రూపాయలు తీసుకోవచ్చు.

షాపు యజమాని: మరైతే ఆలస్యం ఎందుకూ ఇచ్చేయండి.

(లాయరు మారు మాట్లాడకుండా ఇచ్చిపంపేస్తాడు. ఆ తర్వాత నాలుగో రోజు షాపు యజమానికి ఓ నోటీసు వస్తుంది. అదేంటో అర్థంగాక ఓ విద్యార్థిని అడుగుతాడు చదవమని)

విద్యార్థి: ఆయన మీకు ఇచ్చిన సలహాకుగాను కన్సల్టేషన్ ఫీజు కింద పదివేల రూపాయలు కట్టాలటండీ.

ఇష్టమైన పుస్తకం

సీత: నీకు ఇష్టమైన పుస్తకం ఏదోయ్!

గీత: మా ఆయన చెక్‌బుక్.

ఏది మంచిది?

సుబ్బారావ్: ఒరే! ప్రేమ వివాహం మంచిదా? పెద్దలు కుదిర్చిన పెళ్లి మంచిదా?

అప్పారావ్: ఒరే నువ్వు అడిగేదెలా వుందంటే... ఆత్మహత్య మంచిదా? హత్య మంచిదా అన్నట్టుంది.

సోదరభావం

టీచర్: పిల్లలూ! నేను రోడ్డుమీద వెళ్లేప్పుడు ఓ వ్యక్తి గాడిదను చావబాదుతుంటే...అతణ్ణి వారించి దాన్ని కాపాడాననుకోండి. అది ఏ భావంతో చేసినట్టో చెప్పండి?

విద్యార్థి: సోదరప్రేమతో సార్.

కళ్లజోడు

మొదటి వ్యక్తి: (హడావిడిగా పరుగెత్తుకుంటూ వచ్చి) డాక్టర్ డాక్టర్ ! నాకు అర్జంటుగా కళ్లజోడు ఇవ్వండి. ఏదీ కనబడి చావడంలేదు.

రెండవ వ్యక్తి: అవును. మీరు చెప్పింది నిజమే. మీకు కళ్లజోడు వెంటనే ఇవ్వాలి. ఎందుకంటే ఇది హాస్పిటల్ కాదు. కిరాణా కొట్టు.

బుర్ర

భర్త: కాంతం! మన వాడికి అంతా నా బుర్రే వచ్చింది కదూ.

భార్య: కరెక్టుగా చెప్పారండీ. ఎందుకంటే నా బుర్ర నాదగ్గరే వుందిగా.

బహుమతి



తండ్రి: ఒరే! నీ పుట్టినరోజు బహుమతిగా ఏం కావాలి?

కొడుకు: మరీ అంత పెద్ద బహుమతేం వద్దుకానీ...సింపుల్‌గా ఓ రేడియో, దానితో పాటు ఒక స్పోర్ట్స్ కార్ ఇవ్వు చాలు.

పెదాలు

లాయర్ అబద్ధం చెబుతున్నాడని ఎలా తెలుస్తుంది?

అతని పెదాలు కదులుతున్నప్పుడు.

చిన్న కథ

స్వాముల సేవకు వేళాయె.....

-పొత్తూరి సుబ్బారావు

అదొక ఆశ్రమం. రమణీయ ప్రకృతీ సౌందర్యాల నడుమ ప్రశాంతంగా వుంది. ఆ ఆశ్రమానికి దేశవిదేశాలనుండి భక్తులు వస్తూ, పోతూ ఉంటారు. కొంతమంది భక్తులు నెలల తరబడి అక్కడే మకాం వేస్తుంటారు. అటువంటివాళ్లకు అక్కడ సకల సౌకర్యాలతో కూడిన గదులుంటాయి. 'ఎన్నేళ్లనుండో రామకృష్ణ స్వామీజీ' పేరుతో అక్కడ ఒక స్వామీజీ భక్తుల సేవలందుకుంటున్నాడు.

నాకు మొదటి నుండీ స్వామివార్లూ, అమ్మవార్లంటే నమ్మకం లేదు. మా ఆవిడ సరోజ ఎన్నోసార్లు 'రామకృష్ణ స్వామీజీ' ఆశ్రమానికి వెళ్దామన్నా ఆ కోరికను కొట్టిపారేశాను. మాకు పెళ్లై పదేళ్ళు గడిచిపోయినా పిల్లలులేరు. ఎంతమంది డాక్టర్ల దగ్గరికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. సరోజ నాకు తెలియకుండానే ఎంతో మంది దేవుళ్లకు మొక్కింది. నాకిష్టం లేకున్నా ఆమె ఆవేదనను అర్థం చేసుకొని ఆమెతో పాటు అప్పుడప్పుడు గుళ్ళకు వెళ్ళేవాడిని. ఒక రోజు 'రామకృష్ణ స్వామీజీ' ఆశ్రమానికెళ్దామని పట్టుబట్టింది. నేనొప్పుకోనందుకు తానెంతో నొచ్చుకుంది. విచారంగా, నీరసించిన మొహంతో కూర్చుంది. ఇక తప్పనిసరై ఆమెతోపాటు స్వామీజీ ఆశ్రమానికి బయలుదేరాను. ఆరోజు 'రామకృష్ణ స్వామీజీ' ఆశ్రమం ఎన్నడూ లేనంత సందడిగా వుంది. ఆశ్రమం భక్తుల భజనలతోను, ఒకవైపు భక్తి పాటల రికార్డులతోను మారుమ్రోగి పోతున్నది. భక్తి పాటలలో అనేక సినిమా భక్తి పాటలు కూడా వినబడుతున్నాయి. భక్తులకు దర్శనమివ్వటానికి బయటికి వచ్చి ఆసీనులయినారు. స్వామీజీ గడ్డం దట్టంగా వుండటంతో ఆయన మొహం అంతగా పోల్చుకోవటానికి వీలుగా లేదు. అప్పుడే 'స్వాముల సేవకు వేళాయె' అనే సినిమాపాట రికార్డును ఆన్‌చేయగా అందుకనుగుణంగా అభినయిస్తూ కొందరు యువతులు స్వామీజీకి పూజలు చేస్తున్నారు. పూజాకార్యక్రమం పూర్తవగానే స్వామీజీ 'అనుగ్రహభాషణ' కార్యక్రమం మొదలైంది. అప్పటిదాకా మౌనవ్రతంలో ఉన్న స్వామీజీ నోరువిప్పి భక్తులవైపు చూస్తూ 'సంతాన భాగ్యం లేనివారెవరైనా వుంటే ముందుకు రండి' అనగానే నా హృదయంలో ఒక్కసారి ఆలోచనలు చెలరేగాయి. ఆ గొంతు ఎప్పుడో ఎక్కడో విన్నట్లుగా అనిపించింది. అనుకోకుండానే నా నోటినుండి 'మన రామకృష్ణే' అన్న మాటలు బిగ్గరగా వచ్చాయి. మన రామకృష్ణంటే ఎవరో తెలియక పోవటంతో మా ఆవిడ ఆశ్చర్యంతో బిత్తర చూపులు చూస్తూ నిలబడింది. చుట్టూవున్న భక్తులు నన్నో పిచ్చోడిలా భావించి, బలవంతాన బయటకు నెట్టారు. నా భార్య సరోజ కూడా నన్ననుసరించింది.

నాచదువు పూర్తయిందికానీ నాకింకా ఉద్యోగం రాలేదు. పెళ్లి కాలేదు. ప్రతిరోజు లైబ్రరీకెళ్లి 'వాంటెండ్ కాలమ్స్' తిరిగేసేవాడిని. ఒక రోజు లైబ్రరీలో పేపరు తిరగేస్తుండగా ఒక వ్యక్తి నాపక్కన కూర్చొని పలకరించాడు. నేను వెంటనే గుర్తుపట్టాను. అతను స్కూల్లో చదవుతున్నప్పుడు నా క్లాస్‌మేట్ అని అతన్ని మా ఇంటికి తీసుకెళ్లాను. డిన్నరిచ్చి ఈ రాత్రికి అక్కడే ఉండమని అడగగానే నా మాట మన్నించాడు రామకృష్ణ. అంతకు ముందురోజే మా ఇంటికి మా నాన్నగారి స్నేహితుడు ప్రభాకరరావుగారు కోర్టుపనిమీద వచ్చివున్నారు. నిద్ర లేవగానే తన పర్సులేదు. అందులో పదివేల రూపాయలున్నాయట. "మీఇంట్లో దొంగలు కూడా ఉన్నారా?" అని నాన్నతో ఆయనంటే నాకెంతో బాధనిపించింది. అప్పుడే నా చొక్కా జేబులో ఒక

ఇంటికెళ్లగానే గత స్మృతులన్నీ ఒక్కొక్కటిగా గుర్తుకురాసాగాయి. పదిహేను సంవత్సరాల క్రితం మాటిది. నాచదువు పూర్తయిందికానీ నాకింకా ఉద్యోగం రాలేదు. పెళ్లి కాలేదు. ప్రతిరోజు లైబ్రరీకెళ్లి 'వాంటెండ్ కాలమ్స్' తిరిగేసేవాడిని. ఒక రోజు లైబ్రరీలో పేపరు తిరగేస్తుండగా ఒక వ్యక్తి నాపక్కన కూర్చొని పలకరించాడు. నేను వెంటనే గుర్తుపట్టాను. అతను స్కూల్లో చదువుతున్నప్పుడు నా క్లాస్‌మేట్ అని అతన్ని మా ఇంటికి తీసుకెళ్లాను. డిన్నరిచ్చి ఈ రాత్రికి అక్కడే ఉండమని అడగగానే నా మాట మన్నించాడు రామకృష్ణ. అంతకు ముందురోజే మా ఇంటికి మా నాన్నగారి స్నేహితుడు ప్రభాకరరావుగారు కోర్టుపనిమీద వచ్చివున్నారు. నిద్ర లేవగానే తన పర్సులేదు. అందులో పదివేల రూపాయలున్నాయట. "మీఇంట్లో దొంగలు కూడా ఉన్నారా?" అని నాన్నతో ఆయనంటే నాకెంతో బాధనిపించింది. అప్పుడే నా చొక్కా జేబులో ఒక కాగితం నా చేతికి తగిలింది. అది రామకృష్ణ రాసిన ఉత్తరం. అందులో ఈ విధంగా ఉంది.

ప్రియమిత్రునికి,

నీ ఆతిథ్యానికి కృతజ్ఞతలు. నేను నిరుద్యోగినని నీకు తెలుసు. పదివేల రూపాయలు ముట్టచెబితే ఉద్యోగమిస్తానని తెలిసినతనొకడు హామీ ఇచ్చాడు. గత్యంతరం లేక ఆ పర్సు నేనే తీసుకున్నాను. మళ్ళీ ఉద్యోగం దొరికిన తరువాతే నీకు కనిపిస్తాను.

సెలవ్,

రామకృష్ణ.

రామకృష్ణ మళ్ళీ కనపడిందిప్పుడే. మరి అతనికి వచ్చిన ఉద్యోగం ఇదేనేమో.....!

✲

ఓ మంచి పుస్తకం

తెలుగు భాషాజ్యోతి

గురజాడ "అసమ్మతి"

-తె.ర

ఒక మనిషి నడక నేర్చుకోవడానికి బాల్యంలో ఎన్నో తప్పటడుగులు వేయాలి, తప్పదు. అలాగే ఒక దేశం, ఒక జాతి, ఒక్క చిన్న ముందడుగు వేయాలంటే అందుకోసం ఎందరో మహానుభావులు కృషి, పోరాటం సాగించక తప్పదు. తెలుగుజాతిని ఆ విధంగా సంస్కరణ, సాహితీ రంగాల్లో ఒకడుగు ముందుకు వేయించడానికి బ్రహ్మాండమైన కృషి సల్పిన మహనీయులు ముగ్గురు- గురజాడ, గిడుగు, కందుకూరి. వీరేశలింగం సంస్కరణ రంగంపై ప్రధానంగా దృష్టిని నిలిపితే, గిడుగు, కందుకూరి వీరేశలింగం సంస్కరణ రంగంపై ప్రధానంగా దృష్టిని నిలిపితే, గిడుగు తెలుగుదేశం వ్యవహార భాష కోసం పోరాడారు. కాగా గురజాడ మానవతా వాదానికి, వాడుక భాషా వ్యాప్తికి నడుం కట్టి నిలబడిన ఒక మహాకవి, ద్రష్ట, "అసమ్మతి పత్రం వాడుక భాష ఔన్నత్యాన్ని, అవశ్యకతను నిరూపించే ఒక ప్రామాణిక రచన. ఇప్పుడు తెలుగు భాష, వ్యవహార భాష వంటి వాటి గురించి జరుగుతున్న చర్చలో ఈ అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడుతుంది.

అసమ్మతి పత్రం రచనకు దారి తీసిన పరిస్థితులు చాలా ఆసక్తికరమైనవి. గురజాడ రచనల సంపాదకులు సెట్టి ఆ చారిత్రక పూర్వరంగాన్ని ముందుమాటలో వివరించారు. పరీక్షల్లో వ్యాసరచనలో ఎలాంటి భాష, శైలి ఉపయోగించాలనే దానిపై ఆంధ్రవిశ్వవిద్యాలయం ఒక సంఘాన్ని నియమించింది. గురజాడ దానిలో సభ్యుడుగా వున్నారు. ఈ విషయమై సంఘం మూడు, నాలుగేళ్ళ తీవ్రంగా తర్జనభర్జనలు జరిపింది. ఛాందసభాషావాదులు వ్యవహార భాషను అనుమతించరాదంటూ విపరీతమైన ప్రచారం సాగించారు. వాదనలకు తలపడ్డారు. కాగా గురజాడ, గిడుగు వంటి వారు వాటిని పూర్వపక్షం చేసేలా మరింత శక్తివంతమైన వాదనలు చేశారు. అయితే కమిటీలో ఛాందసులకు అధిక్యత వచ్చేలా సభ్యులను మార్చడంతో ఆ సంఘం తిరోగామి నిర్ణయాన్ని తీసుకుంది. ఇది హానికరమైన నిర్ణయమని, విద్యాభివృద్ధికి వివరిస్తూ అసమ్మతితో, ఆవేదనతో గురజాడ సమర్పించిన పత్రం ఇది. ఆనాడు ఆయన వాదన నెగ్గకపోయినా అచిరకాలంలోనే వ్యావహారిక భాషావాదం ఘన విజయం సాధించింది. ఈ రోజున రాష్ట్రంలో ఏ ప్రాంతం వారైనా సమానంగా ఆనందించగలిగే రీతిలో పత్రికలు, పుస్తకాలు, రచనలు వెలువడుతున్నాయంటే ముందు గిడుగు గురజాడలను స్మరించుకోవాలి. భాషా సమస్యను వివిధ కోణాల నుంచి ఆయన ఈ పత్రంలో పరామర్శించారు. అప్పటికే కన్యాశుల్కం పీఠికల్లో వ్యవహార భాష, ఆవశ్యకతను నొక్కి చెప్పిన గురజాడ తన అసమ్మతి పత్రంలో ప్రజలకు భాష నేర్పడానికి భాష కన్నా ఉత్తమ మార్గం లేదని ఘంటాపథంగా నిరూపించారు.

"తెలుగు సాహిత్యానికి సంకెళ్ళు వేసి కదుపు మాడ్చడమా లేక దానికి జవసత్వాలిచ్చి ఒక గొప్ప నాగరిక శక్తిగా రూపొందించుకోవడమా అనేది మనపైనే ఆధారపడి వుంది" అని ఆయన హెచ్చరించారు. గ్రాంథిక భాషావాదుల తిరోగామి వాదనలను తిప్పికొట్టడం కోసం గురజాడ వివిధ దేశాల, వివిధ భాషల అనుభవాలను, పరిణామక్రమాన్ని ఉటంకించి నచ్చజెప్పే ప్రయత్నించారు. భాషపరంగానేకాక, సామాజికంగా కూడా గురజాడ దూరదృష్టి వుందనడానికి ఆయన ఉటంకించిన కిందివాక్యాలే ప్రబల నిదర్శనం (ఇవి ప్రొఫెసర్ విట్నీ చెప్పినవి).

ఇప్పటి వరకు చరిత్రలో ఈ విధమైన ఛాందసత్వ ప్రభావం ఒక వర్గానికే పరిమితమై వుంటూ వచ్చింది. పండితులూ లేదా పూజారి కులం వారు జాతీయ సాహిత్య సంరక్షకులూ, ఆ సాహిత్య భాషా రక్షకులు కాగా విశాల ప్రజా బాహుళ్యానికి ఆ భాషా ఆ సాహిత్యమూ అపరిచితమూ, దూరమూ అయ్యాయి. ఎందువల్లనంటే మొత్తం సమాజం అవసరాలను తీరుస్తూ వాటి మార్పులకు అనుగుణంగా తన అంగాలను మార్చుకోని భాష ఏదైనా సజీవంగా వుండజాలదు. అది మామూలు వాడుక నుంచి వేరుపడి ఒక వర్గం వారి గుత్తసొమ్ముగా మారిపోయినప్పుడు అవశ్యమైన దాని సహజ పెరుగుదల ఆగిపోతుంది. రాజకీయ రంగాల్లో లాగే భాషారంగాల్లో కూడా ప్రభువర్గతత్వమూ, వేర్పాటుతత్వమూ పతనంగాక తప్పదు. అనేకుల అవసరాలు, ప్రయోజనాలు అల్ప సంఖ్యాకుల ప్రయోజనాల కన్నా ముఖ్యమైనవి. చివరకు వాటిదే పైచేయి అవుతుంది".

నిజంగానే వ్యవహారిక భాషావాదం జయించి, ప్రజలభాష పైచేయి సాధించింది. తెలుగుదేశంలో అన్ని ప్రాంతాలకూ ఉపయుక్తమైన ఏక రూపి వ్యవహార భాష ఏర్పడడానికిగల అవకాశాలను గురజాడ శాస్త్రీయంగా విశ్లేషించారు. ఆ రకమైన ఏకరూప భాష నేడు చాలా సహజంగా అల్లుకుపోయింది. అందుకే అలాంటి వారిని ద్రష్టలనడం. ఇప్పటికి మాండలిక వాదనలనుబట్టి గురజాడ వ్యవహారభాషను ఏదో ఒక ప్రాంతం నుంచి తెచ్చారని ఆరోపించేవారు నాటి చారిత్రిక పరిస్థితులు విస్మరిస్తుంటారు. నైజాం విడిగా వున్నందున దీన్ని కూడా కలిపి ఆలోచించే అవకాశం లేదని మర్చిపోతుంటారు.

సంస్కరణోద్యమ వేగుచుక్క వీరేశలింగం గురించి గురజాడ పుస్తకంలో చాలా వ్యాఖ్యానాలు చేశారు. వీరేశలింగం తనకు తెలియకుండానే వ్యవహార, భాషా వికాసానికి చేసిన కృషిని కొనియాడారు. అదే వీరేశలింగం కృతక భాషలో రాసిన "సంధి నిగ్రహం" శైలిని తీవ్రంగా ఖండించారు. అయితే ఖండించేప్పుడు కూడా గురజాడ ఎంతో సంస్కారాన్ని ప్రదర్శించారు. గ్రాంథిక భాషావాదులైన ఛాందసులు మాత్రం ఆ మర్యాద పాటించలేదు.

తెలుగులో వ్యర్థ పదాల బాహుళ్యాన్ని అనుబంధంలో వివరించిన తీరుచూస్తే మామూలు పాఠకుడు ఈ రోజుకైనా ఆశ్చర్యపోతాడు. ఉదాహరణకు స్త్రీ అనే భావానికి 130 పర్యాయ పదాలుండగా ఏడు మాత్రమే వాడుకలో ఉన్నాయి. అందం అనే భావాన్ని చెప్పడానికి 91, మన్మథుడు అనే భావానికి 88 పదాలు ప్రేమకు 71 పదాలు వున్నాయని వివరించారు గురజాడ. మృతభాష అయిన సంస్కృతాన్ని మొత్తంగా సొంతం చేసుకున్నందునే తెలుగులో ఈ విధమైన పరిణామం వచ్చిందని, ఛందస్సు తెచ్చి పెట్టిన చిక్కులు మూలంగా ఈ తలబరువు పదజాలాన్ని భాషలో నిలుపుకున్నామని వివరణ ఇచ్చి, దీనంతటినీ వదిలించుకోవలసిన ఆవశ్యకత ఎరుకపరచారు. అయితే వాడుక భాషలో రచనలు ప్రారంభించిన వారు నిర్జీవంగా, శిల్పరహితంగా వ్యవహరించడాన్ని కూడా ఖండించారు.

పాఠ్యపుస్తకాలలో ఈ విధమైన కృతక భాషా సాహిత్యం బోధించడంవల్ల విద్యార్థులు ఎన్ని నరకయాతనలకు గురవుతున్నారో గురజాడ సానుభూతితో వివరించారు. ఈ 1987 సంవత్సరానికి, కూడా కింది స్థాయి పాఠ్యపుస్తకాలు మొదలు యూనివర్శిటీల స్థాయి దాకా చూసినా మనం నిజమైన వాడుక భాషా వ్యాప్తి లక్ష్యాన్ని పూర్తిగా సాధించలేదని చెప్పక తప్పదు. చిన్నపిల్లల పుస్తకాల్లోనూ ఎంతో కఠిన పదాలు కనిపించడం కద్దు. ఇక ఆధునిక అనువాద పాఠ్యపుస్తకాల పరిస్థితి మరింత దయనీయంగా వుంది. ఈరంగంలో ఇంకా ఎంతో కృషి చేసి ఆచరణయోగ్యమైన మెరుగుదల సాధించిననాడే. గురజాడ గిడుగుల ఆశయ సాధన పూర్తయినట్లు భావించాలి. ఏదయినా ఒక నూతన భావాన్ని వాదనను ప్రచారం చేసి, ప్రవేశపెట్టదలచిన వారు ఎంత ఓర్పుతో ప్రజలను మెప్పించాలో తెలుసుకునేందుకు గురజాడ రాసిన ఈ 'అసమ్మతి పత్రం' ఒక దృష్టాంతం.

చూద్దామా

ఖజురాహో అందాలు

చందోలా ప్రభువుల ముఖ్య పట్టణాలలో, ఒకటిగా విలసిల్లింది ఖజురాహో. మధ్యప్రదేశ్‌లోని ఛత్రపూర్ జిల్లాలోవున్న ఈ ప్రాంతంలో మధ్యయుగపు ఆలయాలు ఈనాటికీ 200 పైగా వున్నాయి. ప్రస్తుతం ఈ చిన్నవూరులోని ప్రజలంతా పేదవారు. కానీ ఒకనాడు వైభవంగా, కళాప్రాభావంతో విలసిల్లిన ఈ పట్టణ శిథిలాలు, సుమారు 21 మైళ్ళ విస్తీర్ణంలో కనిపిస్తాయి. అసలు ఆ ప్రాంతంలో నెలకొన్న ఆలయాలు, వాటి శిల్పకళా చాతుర్యం... వాటి అందాల గురించి ఈ వారం మీకోసం.



క్రీస్తు పూర్వం 200 సంవత్సరాలనాటికే సాంస్కృతిక ప్రాభవం సంతరించుకుంది. ఆనాడు దీని పేరు వత్స. సంగమగుప్తుల కాలంలో మరింత ప్రాభావంతో "జిజాకభుక్త" అనే పేరుతో వన్నెలీనింది. తరువాత చందోలా వంశీయులు, 7వ శతాబ్దంలో, హర్షవర్ధనుని ప్రాముఖ్యం విచ్ఛిన్నమౌతున్న కాలంలో విజృంభించారు. ఇక్కడ లభించిన శాసనాల ప్రకారం చందోలా వంశీయుడు యశోవర్మ, మహావిష్ణువుకు ఆలయం నిర్మించాడనీ, దీని శిల్పకళా వైభవం ఆనాటి కళారీతికి మకుటాయమానమనీ తెలుస్తోంది. ఇది బహుశా ఇప్పుడున్న లక్ష్మణ దేవాలయం కావచ్చు. ఈ యశోవర్మ పుత్రుడు "ధంగా" రాజ్యాన్ని విదీష నుంచి గ్వాలియర్ వరకూ, వారణాసి నుంచి నర్మదానది వరకూ వ్యాపింపజేసి ఖజురాహోలో రెండు ఆలయాలు నిర్మించాడు. ఇవి, విశ్వనాథ, పార్శ్వనాథ మందిరాలు. ధంగ కుమారుడు 'గండ' ఇక్కడ జగదంబి, సూర్య దేవాలయాలను నిర్మించాడు. ఈ గండుని కుమారుడు విద్యాధరుడు అసమాన పరాక్రమంతో రాజ్యాన్ని మరింత విస్తరించి చందోలా వంశపు కీర్తి ప్రతిష్టలు పరాకాష్ట నందుకునేలా చేశాడు. ఇక్కడున్న కందరీయ మహాదేవుని ఆలయం ఈయన నిర్మించినదేనని ప్రతీతి. విద్యాధరుని తరువాత ముస్లిం దండయాత్రలో చందోలా రాజ్య పతనం, దానితోపాటు ఖజురాహో ప్రాబల్యం క్రమంగా అంతరించిపోయాయి. కానీ ఇది రాజకీయంగా మాత్రమే. ఇక్కడి శిల్పకళా ప్రాభవం కొనసాగుతూనే వుంది. 12 వ శతాబ్దం వరకూ ఆలయాలు వెలుస్తూనే వున్నాయి. 14వ శతాబ్దం వరకూ, శిల్పకళకూ, సంస్కృతికీ కేంద్రంగా భాసించింది ఖజురాహో. ఇలా కాలగర్భంలో మరుగునపడి శిథిలమౌతున్న ఈ ఆలయ సమాహారాన్ని ఈస్టిండియా కంపెనీ సైనికాధికారి టి.ఎస్.బర్ట్ 1839లో ప్రపంచ దృష్టికి తీసుకువచ్చాడు. ఈ మధ్యవరకూ వీటిని లైంగిక విన్యాసాల ప్రదర్శనశాలలుగానే భావిస్తూ వచ్చారు. ఇప్పుడిప్పుడే ఈ లైంగిక పరిధిని అధిగమించి, ఆనాటి తాంత్రిక ఉపాసనా పద్ధతుల మీదికి దృష్టి మరలింది. హిందూ జీవన విధానంలో జీవితాన్ని పరిపూర్ణంగా అర్థవంతంగా అనుభవించటానికి ఏర్పరచిన నాలుగు ఆశ్రమాలలో గృహస్థా శ్రమానికి, అభ్యాగతులనూ ఆదరించటంతోపాటు జాతి క్రమాభివృద్ధి కూడా వీరి బాధ్యత కామోపభోగాలను అనుభవించటంలో వీరికి న్యూనతాభావమేమీ లేదు. ఇక్కడ శిల్పాలలో లైంగిక పరమైనవి 10 శాతానికి మించి వుండవు. చందోలాల నాటి సాంఘిక జీవనవ్యవస్థ గురించి సమగ్రమైన సమాచారమేమీలేదు. పురాతత్వశాఖవారి త్రవ్వకాలింకా సాగుతూనే వున్నాయి. ఇక్కడింకా పర్వతాల్లాంటి దిబ్బలున్నాయి. అవి తమ గర్భంలో ఎన్ని వింతలు దాచుకున్నాయో! ఏదో ఒకనాటికి వీటి సమగ్ర స్వరూపం దర్శనమిస్తుందని ఆశిద్దాం. ప్రస్తుతం స్థానికులు మాత్రం ఈ దిబ్బలలో దొరికే చిన్న చిన్న శిల్పాలనూ, శిథిల ఖండాలనూ సందర్శకులకు, ముఖ్యంగా విదేశీయులకు మెమెంటోలుగా విక్రయిస్తుంటారు. ఈ శిల్పావిశేషాలను రాళ్ళుగా వుపయోగించి ఇల్లు కూడా కట్టుకుంటారు. ఈ అమూల్యం సంపదను వెలికితీసి పరిరక్షించటానికి ఎంతకాలం పడుతుందో!

ఇక్కడి ఆలయాలన్నీ రెండు మూడు రంగులున్న (స్వల్పభేదంతో ఇసుక రాళ్ళతో నిర్మించారు. అతి పురాతనంగా భావిస్తున్న బ్రహ్మ దేవాలయం మాత్రం నల్లరాతితో వుంది. వైష్ణవ, శైవ, జైన మతాలకు చెందినా, శిల్పరీతి మాత్రం దాదాపు ఒకటే. ఇక్కడ చిగురించి, విరబూసిన ప్రత్యేక శిల్ప సాంప్రదాయంలో ఐదారు అడుగుల ఎత్తున్న మట్టంపైన ఆలయభాగం కుదుమట్టంగా వుండి శిఖరాలు మాత్రం చాలా ఎత్తుగా వుంటాయి. ఈ విశేషాల వల్ల ఈ ఆలయాలు ఒకనాడిక్కడున్న సరస్సు తీరాన నిర్మించారనే వాదానికి ఆధారం కనిపిస్తుంది. దాదాపు ప్రతి ఆలయానికి ముందు అర్ధమంటపం, ప్రవేశ ద్వారం. ఇది దాటితే ముఖ మంటపం, గర్భగుడి వుంటాయి. మంటపానికిరువైపులా రాతి కిటికీలతో బాల్కనీలమర్చి గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే ఏర్పాటుచేశారు. గోడలమీద, స్థంభాల మీద మలచిన శిల్పాల మీద, బయటి నంచి ప్రసరించే ఈ కాంతిపడినపుడు సంభవించే వెలుగునీడల విన్యాసంతో ఈ శిల్పాలు చిత్రమైన అనుభూతిలో మనలను ముంచెత్తుతాయి. ఇదొక అరుదైన అనుభూతి. ఈ ముఖమంటపం పైనే గోపురం ప్రారంభమౌతుంది. అంచెలంచెలుగా పైకెగేసి, గర్భగుడి మీద చివరి శిఖరం అమరిపోతుంది. ఇక్కడి ఫోటోలు చూస్తే నిర్మాణ విశేషాలు మరింత అవగాహనకొస్తాయి.

ఆలయంలో అడుగుపెట్టగానే, ఒక్కసారిగా అపూర్వమైన శిల్ప సంపద ముంచెత్తుతుంది. ప్రతి ద్వారం ఎంత సున్నితమైన కళారూపాలతో తీర్చిదిద్దారో! కప్పు లోపలి భాగం అద్భుతమైన పుష్పాకృతులతో వృత్తాకారంలో నాలుగు ఆవరణలలో మలచారు. ఒక్కోవరుసలో ఒక్కో అలంకరణ, సున్నితమైన రేఖా విన్యాసంతో కలసి, మనస్సును పరవశింపజేస్తాయి. మంటపంలోని స్థంభాలన్నీ కళారూపాలే. ప్రతి స్థంబానికీ, సీలింగ్‌కీ బ్రాకెట్‌గా అమర్చిన రాతిపలకలో అప్సరసల రూపాలు

మనోజ్ఞంగా దర్శనమిస్తాయి. ఇందులో కొన్ని సాల భంజికలు. ఈ అప్సరసలు వివిధ భంగిమలలో వుంటారు. చూసిన కొద్దీ ఒక్కొక్క అంశమూ ఎంతో భావసంపద కలిగి ముగ్ధమనోహరంగా వుంటాయి. చూసేవారిలో కళాత్మక దృష్టి లోపిస్తే ఈ శిల్పాలు ఎంత మత్తెక్కిస్తాయో, అక్కడ నిలబడితేగాని తెలియదు. ఈ సౌందర్యానుభూతి ఏదో తెలియని ఆనందంతో శరీరాన్ని మనస్సునీ పులకింపజేస్తుంది. అలాగే లోపల గర్భగుడి గోడలన్నీ శిల్ప సంపద కుమ్మరించినట్లుంటాయి.



ఆలయపు గోడల బయటవైపు చెక్కిన శిల్పాలు ఒకదానిపై ఒకటిగా మూడు వరుసలలో వుంటాయి. క్రింది వరుసలో మతపరమైన గాథలు, రెండవ వరుసలో దేవతలు, వారి వారి సేవాగణంతో పరివేష్టితులై వుంటారు. కానీ వీరు క్రింది వరుసలోలాగ సాంప్రదాయ పద్ధతిలో వుండరు. దిక్పాలకుల శిల్పాలవంటివి, సాంప్రదాయక శృంఖలాలు తెంపుకుని శిల్పియొక్క భావ స్వాతంత్ర్యం, కల్పనా చమత్కృతి, ఇక్కడ ఎన్నెన్ని విన్యాసాలు చేశాయో! వారి శిరోజాలంకరణను బట్టి, వారు ధరించిన ఆయుధాలను బట్టి దేవతలకు ఎవరికుండే ఆయుధాలు వారికున్నాయని గుర్తించవలసిందే. ఇక మూడవ వరుసకు వస్తే వీరంతా అప్సరసలు. ఎన్నెన్ని భంగిమలు! ఆలయం లోపలా బయటా కూడా వీరున్నారు. యవ్వనంతో పొంగుతున్న స్త్రీ సౌందర్యం ఒక్కొక్క రేఖా, నిజంగా అసాధారణ రీతిలోనే తీర్చి దిద్దారు. వస్త్రాలు దాదాపు లేవనే అనుకోవాలి. నగ్న శరీరం మీద వీరు ధరించిన ఆభరణాలను మలచటంలో విశేషమైన ప్రజ్ఞ గోచరిస్తుంది. స్త్రీ శరీరమంతా సౌందర్యమయంగా గోచరిస్తుంది. స్త్రీ శరీరమంతా ఈ రూపాల లావణ్యం హుందాతనం చూపు మరల్చుకోనివ్వని వారి ఆకర్షణ చెప్పలేనివి. వీరు దేవతల పరివారంలోని వారు గనుక, నీరు తీసుకువెళతున్నట్లు పద్మాలు చేత ధరించినట్లు, చేయిపైకెత్తి వీపు సవరించుకున్నట్లు ఒక ప్రక్కకు ఒరిగి శిరోజాలు పిండుకుంటూ, పాలిండ్లు సవరించుకుంటూ, ఒక కాలుపైకెత్తి అరికాలులో ముల్లు తీసుకుంటూ, పిల్లలను ఆడిస్తూ, రాచిలుకతో ఆడుకుంటూ, ప్రేమలేఖ వ్రాస్తూ, మురళి మ్రోగిస్తూ, వంగి పాదాలకు పారాణి అలంకరిస్తూ ఇలా ఎన్నెన్ని భంగిమలలోనో సాక్షాత్కరిస్తారు వీరు. ఇలా ఏ పని చేస్తున్నా ఒక్కొక్క భాగంలో ఒక్కొక్క కోణంలో వారి వంపులలోని తీయదనాన్ని ప్రస్ఫుటంగా మన దృష్టికి తెచ్చే ప్రయత్నంలో, అనూహ్యమైన విజయాన్ని సాధించాడు. శిల్పి. శరీరంలోని ప్రతి అవయవమూ పరిపూర్ణంగా వికసించిన స్త్రీమూర్తి ఎలా వుంటుందో ఇక్కడ చూడాలి. శిల్పియొక్క కళాత్మక అంతర్దృష్టి, ఈ సృష్టిలో అపూర్వ సౌందర్యానికి ఒక ప్రతీకయైన స్త్రీమూర్తి యొక్క రూపలావణ్యంతో తాదాత్మ్యం చెంది, మన కనులకింత విందు, నిండుగా చేస్తుంది. ఆ అపరబ్రహ్మకు చేతులు జోడించాలనిపిస్తుంది.

మరికొన్ని శిల్పాలు ఆనాటి సాంఘిక జీవనాన్ని తెలియజేసేవి. శిష్యుడు గురువు దగ్గర విద్యాభ్యాసం, నాట్యకత్తెలు సంగీత విద్వాంసులు మొదలైనవి ఈ వరుసలో ఆకర్షణ. మానవుల లైంగిక బంధాలు, స్త్రీపురుషుల కలయికలో ఎన్ని రకాల భంగిమలో, బంధాలో! సాక్షాత్తూ వాత్స్యాయనుడు సైతం ముక్కుమీద వేలు వేసుకోవలసిందే.

ఇక మిగిలిన శిల్పాలన్నీ పులులూ, సింహాలు, జానపదగాథలు. ఇంతవరకూ మనం వివరించుకున్న శిల్పాలమీద అనేక అభిప్రాయాలు వ్యక్తమైనాయి. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోకపోతే అన్యాయమే అవుతుంది. స్త్రీ మూర్తి యొక్క వంపు సొంపులు శిల్పులకూ చిత్రకారులకూ అనాదిగా స్ఫూర్తినిస్తున్న వస్తువు . అదే ఇక్కడ వినూత్న పార్శ్వాలను స్పృశిస్తూ, ఉన్నత శిఖరాల నందుకున్నది. ఒక మెట్టు పైకి వెళ్లి యవ్వనవతి ఆకార సౌష్టవం, వివిధ భంగిమలలోని మాధుర్యం, ఎదురుగా వెనుకగా ప్రక్కగా ఇలా వివిధ కోణాలలో సౌందర్య మాధుర్యాన్ని ఆవిష్కరించారు. ఇక్కడున్న ప్రధాన ఆలయాలను ఒక్కసారి పరికిద్దాము.

వరాహ మందిరం

ఆలయం సామాన్య నిర్మాణమే. లోపల అర్చనా మూర్తి సుమారు 8అ॥ పొడవు 5అ॥ ఎత్తున్న పీఠంపై, మొత్తం ఒకే శిలలో మలచిన అపురూప శిల్పం వరాహమూర్తి. లోహంతో చేసినట్లు మెరుస్తోంది. అంత అద్భుతమైన నునుపును ఎలా సాధించారో! మట్టం వివిధ దేవతల విగ్రహాలున్నాయి. పైకప్పు విచ్చుకున్న పద్మం లాగ తీర్చిదిద్దారు.

మాతంగేశ్వర మందిరం

ఇప్పటికీ పూజాదికాలకు నోచుకున్న మందిరాలలో ఇదొకటి. గర్భగుడిలోని పానవట్టం 20 అ॥వ్యాసంతో అద్భుత రీతిలో వుంది. దాని మీద శివలింగం 8 అ॥ ఎత్తు 3 అడుగుల వ్యాసంతో ఎంతో సున్నితంగా పాలిష్ చేశారు. దీనిమీద పర్షియన్ నాగరి లిపులతో ఏదో చెక్కివుంది. దానినెవరూ పట్టించుకోరు. మిగిలిన వివరాలు పైన చెప్పినవే.



లక్ష్మణ మందిరం

ఖజురాహో శిల్పకళ పరిపూర్ణతను సంతరించుకున్న తరువాత జరిగిన నిర్మాణమిది. శిల్పం కూడా చెక్కు చెదరలేదు. ఆలయపు ఎత్తున మట్టానికి కూడా ఎన్నెన్ని శిల్పాలు! ఉత్సవ సమయాలలో ఏనుగులు, గుర్రాలు, సైనిక కవాతులు, వేట వినోదాలు, యుద్ధ విన్యాసాలలాంటివి కనిపిస్తాయి. స్థంభాల మీద అప్సరసలు మిగిలిన ఆలయాలకంటే ఎక్కువ సంఖ్యలో వున్నారు. అసలు ప్రవేశద్వారమే మకరతోరణంలా మలచారు. స్థభాలన్నీ శిల్పసంపద విరబూసి వుంటాయి. పైనున్న సీలింగ్‌లో అద్భుతమైన పుష్పాకృతులు వలయాలుగా మలచారు. ఈ తరహా పైకప్పు ఒక్క దిల్వారా మందిరంలోనే కనుపిస్తుంది. అయితే అది పాలరాయి. కాని ఇసుక రాయి మీద కూడా ఇలాంటి అందాలను మలచటం ఒక అద్భుతమే. గర్భగుడి గోడల వెలుపలి వైపు శ్రీకృష్ణలీలలు, కుబ్జ వద్ద గంధం తీసుకోవటం,

కాళీయ మర్దనం, కువలయా పీడన సంహారం, బాణాసురునితో [illegible] చేతులతో [illegible] మలచిన అప్సరసలు [illegible] ఒక శిల్పం వీధి భాగవతుల [illegible] భక్తి పారవశ్యం [illegible] ఆకట్టుకుంటుంది.



విశ్వనాథ మందిరం

[illegible] ఇది క్రీ॥శ॥ 1002లో [illegible] నిర్మించి రెండు శివలింగాలను [illegible] తెలుస్తుంది. ఒకటి రాతితో, రెండవది నవరత్నాలలో [illegible] మలచారట. ఇప్పుడు నిలువెత్తు రాతిలింగం మాత్రమే [illegible] ఇక్కడున్న అప్సరసల విగ్రహాలలో రెండు మనలను ఆకట్టుకుంటాయి. పిల్లనగ్రోవి వాయిస్తూ కాళ్లు, నడుము వంచిన తీరు ఒకదానిలో, అరికాలిలో గుచ్చుకున్న ముల్లును, పాదం పైకెత్తి తీసుకుంటున్నట్లు మరోదానిలో ఆ వంపుల అందాలు వారి ఊహలకే కలికితురాయి. ఇక మిధునాల కేళీవిన్యాసాలు అబ్బురపరచేవిగా వుంటాయి.

చిత్రగుప్త మందిరం

దీనికీ పేరెలా వచ్చిందో తెలియదుగాని, గర్భగుడిలో మాత్రం సప్తాశ్వాలు పూన్చిన రథం మీద సూర్యదేవుని విగ్రహముంది. ఇలాంటి శిల్పాలే గోడలసపైన గూడా వున్నాయి. మహామంటపం చుట్టూ 6 జతల ద్వారపాలకులున్నారు. సీలింగ్ అష్టభుజాకారంలో వుంది. అప్సరసలమూర్తులు మద్గమనోహరంగావున్నాయి. శ్రీమహావిష్ణువును 11 తలలతో మలచారు. మధ్యలోనున్న శిరస్సు విష్ణువుది. మిగిలిన 10 దశావతారాల శిరస్సులు.

జగదంబి ఆలయం

ఇక్కడ ఉదాత్తరూపంలో ఉన్న యముడు, అప్సరసల విగ్రహాలు రమణీయంగా వుంటాయి. ఇక మిధునాల కామకళాభంగిమల వైభవం, వారి ముఖాలలో వ్యక్తమౌతున్న ఆనంద పారవశ్యం, ఇహలోక పరిధులనతిక్రమించి, ఏదో అలౌకిక స్థితికి చేరుకున్నట్లుంటుంది.

మాలాదేవుని ఆలయం

ఇది గంటల మందిరానికి దక్షిణంగా అంటే జైన మందిర సముదాయానికి బయటగావుంది. దీన్ని "కున్వారా" మఠం అని గూడా అంటారు. చక్కని సమతూకంతో వున్న శివాలయం పైన చుట్టూ పరచుకున్న శిఖరాల వరుసల మీద మూడు వరుసల శిఖరాల వలయంతో అందంగా వుంటుంది. లోపల అప్సరసల అందంగా చిత్రవిచిత్రంగా మలచిన ఆభరణాలలో కనువిందు చేస్తాయి. ఖజురాహోలో శిల్పకళ అంతరించే దశలో ఇవి నిర్మాణమైనట్లు కనిపిస్తుంది. ఖజురాహో శిల్పాలలో కనిపించే పుష్టి, జీవకళ ఇక్కడ లోపించాయి.

జవారి మందిరం



ఈ విష్ణు మందిరం చిన్నదైనా ప్రవేశ ద్వారానికి మలచిన మకర తోరణంలోని శిల్పం మనోహరంగా మనలను నిలబెట్టేస్తుంది. బయటి గోడల మీద మూడు వరుసల శిల్పాలు, మొదటి వరుసలోని దేవతామూర్తులకు చిన్న గూళ్ళు అమర్చి వాటికి చక్కని తోరణాలు మలచారు. సౌందర్య సంపద, సౌకుమార్యంలోనూ ఇవి వేటికీ తీసుకుపోవు. ఇక్కడొక వినూత్న ప్రయోగం చేశారు. మంటపం మహా మంటపం ఒక కట్టడంగా వుంటే గర్భగుడి మాత్రం క్రింద నుంచి శిఖరాగ్రం వరకూ మరో కట్టడం. దీనిని 11 శతాబ్దపు కట్టడంగా భావిస్తున్నారు.

గంటల మందిరం

గొలుసులకు వేల్లాడదీసిన గంటల శిల్పాలను ఇక్కడి స్థంబాలుగా మలచారు. స్థానికులు గంటల మందిరమంటారు. శిథిలమైన ఈ ఆలయంలో చిన్న భాగమే ఇప్పుడు మిగిలివుంది. ఈ శిథిలాలు చూస్తే ఇది చాలా విస్తృతమైన మందిరంగా గుర్తించగలం. మహా మంటప ద్వారం, శిల్ప సంపదనంతా కుమ్మరించినట్లుటుంది. గుమ్మం పైభాగాన యక్షిణి చక్రేశ్వరి గరుడ వాహనారూఢియై వుంటుంది. ఈ గుమ్మం చుట్టూ మహావీరుని జననానికి ముందు, ఆయన మాతృమూర్తికి కనిపించిన 16 శుభ సూచికలను మలచారు. ఇక్కడి జైన మందిరాలు 1 కి॥మీ॥ దూరంలో వున్నా ఇది కూడా జైన మందిరమే. ఇంకా ఈ ప్రాంతంలో శిధిలమైన శివాలయం, హనుమాన్, బ్రహ్మ, వామనమూర్తుల మందిరాలున్నాయి. ఖజురాహో గ్రామానికి ఆగ్నేయంగా జైన మందిరాల సముదాయం వుంది.

పార్శ్వనాథ మందిరం

ప్రవేశ మంటపం సీలింగ్‌లో మలచిన తోరణాలతో మంటప ద్వారా మీద 10 చేతులతోనున్న యక్షిణి చక్రేశ్వరి గరుడవాహనారూఢియై వుంటుంది. మందిర నిర్మాణం జైన సంప్రదాయంలో కాక ఇక్కడి లక్ష్మణ మందిరాన్ని పోలి వుంటుంది. ఇక్కడ రమణీయంగా మలచిన శిల్పాలు, అగ్ని శివుడు రతీమన్మధులు లక్ష్మీనారాయణులు. వీరి ముఖ భంగిమలు అద్భుతం. అప్సరసలు నుదుట కుంకుమ దిద్దుకుంటూ, పాదాలకు పారాణి అలంకరించుకుంటూ, కాళ్లకు మువ్వలు కడుతూ, వంపుల వయ్యారాల విందులు చేస్తారు. నిత్య జీవితంలోని అనేక చిన్న చిన్న విషయాలలో 'ఇంత సౌందర్య ఆకర్షణా దాగివుంటాయని ఈ శిల్పులకెలా స్ఫురించిందోననిపిస్తుంది. ✵

ఆరోగ్యం

తలనొప్పి ఒక్క మెదడుకు సంబంధించిన వ్యాధుల వల్లనే కాకుండా చెవి, ముక్కు, కన్ను, ఎముకలకు సంబంధించిన, మానసిక వ్యాధుల వల్ల కూడా రావచ్చు. ఇటీవలి కాలంలో సైనస్ వల్ల వచ్చే తలనొప్పులు సాధారణంగా వస్తున్నాయి. ఇంతకు ముందులా కాకుండా ఇప్పుడు సైనస్ జబ్బులకు ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ వల్ల ఈ రకమైన తలనొప్పిని పూర్తిగా తగ్గించే అవకాశం ఉంది. అసలు ఒత్తిడితో వచ్చే తలనొప్పి లక్షణాలేంటి? మైగ్రేన్ తలనొప్పి లక్షణాలేంటి? వాటి నివారణా మార్గాలేంటి? ఇవాళ చెప్పుకుందాం.

సైనస్ తలనొప్పి...!



డాక్టర్ రవికిషోర్,
ఇఎన్‌టి వైద్య నిపుణులు,
ఇమేజ్ హాస్పిటల్స్,
అమీర్‌పేట,
హైదరాబాద్.
9849032985

మనం రోజూ వినే పదం తలనొప్పి. ఇది వయసు, ఆడ, మగ తేడా లేకుండా అందరినీ బాధపెడుతుంది. ఈ తలనొప్పి ఒక్కో సారి రోగులనే కాకుండా చికిత్స చేసే డాక్టర్‌కూ తలనొప్పిగా మారుతుంది. తలనొప్పికి చాలా కారణాలు ఉన్నాయి.

ఒత్తిడితో తలనొప్పి

ఇది ఎక్కువగా మహిళల్లో, ఇరవై సంవత్సరాలు పైబడిన వారికి వస్తుంది. ఇది అన్నింటి కన్నా సాధారణంగా వచ్చే తలనొప్పి. పని ఒత్తిడి పెరగడం, మానసిక ఒత్తిడి, బ్యాడ్ పోశ్చర్ వల్ల ఈ తలనొప్పి వస్తుంది. అయితే ఇది కొన్ని గంటలు తర్వాత తగ్గిపోతుంది. కొన్ని సార్లు రోజులు, వారాలపాటు ఉండే అవకాశముంది. డిప్రెషన్‌లో ఉన్న వారికీ ఎక్కువగా వస్తుంటుంది. రణగొణ ధ్వనులకు, వేడి వాతావరణంలో ఉన్నా ఈ నొప్పి ఎక్కువవుతుంది.

లక్షణాలు

ఈ తలనొప్పి పొద్దున గానీ, మధ్యాహ్నం గానీ మొదలై కొన్ని గంటలుంటుంది. కంటిపైనా, కంటిలోనూ, తలచుట్టూ నొప్పితో బాధపడతారు. మెడ కండరాలు కూడా బిగువవుతాయి. కొంతమందిలో స్లీప్ డిస్టర్‌బెన్స్ కూడా వస్తుంది. తలనొప్పిగా ఉన్నప్పుడు మెడికల్ షాపులో దొరికే మందులతో సరిపెట్టుకోకుండా డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. ఒత్తిడిని తగ్గించడం, యోగా, ధ్యానం, వ్యాయామం వల్ల తలనొప్పిని అరికట్టొచ్చు.

మైగ్రేన్ తలనొప్పి

ఇలాంటి తలనొప్పి సాధారణంగా 30 సంవత్సరాల వయసు వారికి వస్తుంది. ఇదీ పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. వారానికి రెండు మూడుసార్లు నుంచి నెలకోసారి రావచ్చు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ ఈ తలనొప్పి రావడానికి కారణాలు. వీటితోపాటు సమయానికి భోజనం చేయకపోవడం, సరిగా నిద్రలేకపోవడమూ తలనొప్పిని పెంచుతాయి. తినే పదార్థాల్లో కొలెస్ట్రాల్, వెన్నెముక నొప్పిని ఎక్కువ చేస్తాయి. మెన్సెస్ సమయాల్లో మహిళల్లో ఇది అధికంగా ఉంటుంది.

లక్షణాలు

ఇది సాధారణంగా ఒకే వైపు వస్తుంది. కంటిపై నుంచి కణత వరకు వస్తుంది. తల కదలికలతోనూ ఈ నొప్పి ఎక్కువవుతుంది. కడుపులో తిప్పడం, వాంతి వచ్చినట్లుండడం జరుగుతాయి. తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు వాంతులవుతాయి. నొప్పి ఎక్కువైతే వెలుతురును చూడలేరు. ఎక్కువ శబ్దం వినలేరు. తలనొప్పి వచ్చే ముందు కొంత మందికి కళ్లు మసకబారతాయి. కళ్ల ముందు మెరుపులు వచ్చినట్లు అనిపిస్తుంది. కొంత మందిలో ఎక్కువగా కోపం, చిరాకు, అలసట కనిపిస్తాయి. నొప్పి కొన్ని గంటల నుంచి కొన్ని రోజుల తరబడి ఉంటుంది. ఈ తర్వాత తగ్గుతుంది.

ఇలా నివారించొచ్చు

తలనొప్పి ఏ సమయాల్లో ఎందుకు వస్తుందో ఒక డైరీలో రాసుకోవాలి. ఏ పదార్థాలు తింటే వస్తుందో గమనించి వాటిని మానేయాలి, సమయానికి భోజనం చేయాలి, సరైన సమయానికి నిద్రపోవడం, లేవడం చేయాలి, మానసిక ఒత్తిడిని పూర్తిగా తగ్గించుకోవాలి.

క్లస్టర్ తలనొప్పి

ఇది ఎక్కువగా 30 సంవత్సరాలు పైబడిన పురుషుల్లో కనిపిస్తుంది. వ్యాధులన్న వాళ్లు విపరీతమైన తలనొప్పికి లోనవుతారు. ధూమపానం, మద్యపానం వల్ల ఈ నొప్పి పెరుగుతుంది.

లక్షణాలు

ఇది ఉదయం పూట ప్రారంభమవుతుంది. కంటి చుట్టూ, కణతల చుట్టూ విపరీతమైన తలనొప్పి మొదలవుతుంది. దీంతో కళ్లలో నీళ్లు కారడం, కన్ను ఎర్రగా మారడం జరుగుతుంది. ఒక్కోసారి ముక్కులో నీరు కారడం, ఒక వైపు ముఖం కందిపోతుంది. ఈ నొప్పి అరగంట నుంచి మూడు గంటల వరకు ఉంటుంది. ఒక్క సారి వచ్చిన తరువాత మళ్లీ నెల

రోజుల వరకు ఈ నొప్పి రాకపోవచ్చు. ధూమపానం, మద్యపానం మానడం వల్ల తలనొప్పిని నివారించొచ్చు.

సైనసైటిస్ తలనొప్పి

సైనస్ అంటే ముఖం ముందు భాగంలో ఉండే ఎముకల్లోని గాలి గదులు. వీటి లోపలి భాగం మ్యూకోసా అనే పలుచని పొరతో కప్పబడి ఉంటుంది. దీన్నుంచి మ్యూకస్ అనే ద్రవం ముక్కు నుంచి గొంతులోకి కారుతుంది. ఈ సైనస్ నుంచి ముక్కులోకి తెరుచుకునే రంధ్రాలు మూసుకున్నప్పుడు ఈ మ్యూకస్ సైనస్‌లలో చేరుతుంది. ఇలా చేరిన మ్యూకస్‌లో ఇన్‌ఫెక్షన్ వచ్చినప్పుడు సైనసైటిస్ అనే వ్యాధి వస్తుంది. సైనస్‌లు ఇన్‌ఫెక్షన్‌తో కూడిన మ్యూకస్‌తో నిండినప్పుడు తలనొప్పి వస్తుంది. సైనస్‌కి సంబంధించిన తలనొప్పి నుదురు భాగంలో, ముక్కుకు ఇరువైపులా, కణతల దగ్గర వస్తుంది. ఈ తలనొప్పి ఉదయం ఎక్కువగా ఉండి సాయంత్రానికి తగ్గుతుంది. డాక్టర్ సూచించిన నాసల్ డ్రాప్స్, మందులు వాడడం వల్ల ఈ మ్యూకస్ సైనస్‌ల నుంచి ముక్కులోనికి జారి తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. వ్యాధి మొదటి దశలో ఉన్నప్పుడు మందులతో తగ్గించడానికి వీలవుతుంది. చాలా రోజుల నుంచి వ్యాధితో బాధపడేవారికి ఎండోస్కోపిక్ చికిత్స ద్వారా నయం చేస్తారు. పట్టణాల్లో దుమ్ము, ధూళి, కాలుష్యం ఎక్కువగా ఉండడం వల్ల ఈ నొప్పితో బాధపడే వారి సంఖ్య ఎక్కువవుతోంది.



మెదడుకి చెందిన తలనొప్పులు

తలలో కణుతులు పెరగడం వల్ల, మెదడులో రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డకట్టడం వల్ల తలనొప్పి వస్తుంది. మెదడు చుట్టూ ఉండే పొరకు ఇన్‌ఫెక్షన్ వచ్చినప్పుడూ (మెనింజైటిస్) కూడా విపరీతమైన తలనొప్పి వస్తుంది. ఈ కణుతులు పెరిగిన కొద్దీ లోపల ఒత్తిడి ఎక్కువై ఎక్కువగా తలనొప్పి రావడం, వాంతులవ్వడం జరుగుతుంది. ఒక్కోసారి చూపు మందగించడం, కాళ్లూ చేతులు పడిపోవడం సంభవిస్తుంది. సిటీ-స్కానింగ్, ఎంఆర్ఐల ద్వారా కణుతులను ముందుగానే గుర్తించడం ద్వారా వైద్యం చేయడానికి వీలవుతుంది. మెదచుట్టూ పొరలు ఇన్‌ఫెక్షన్‌కు గురైనప్పుడు విపరీతమైన తలనొప్పి వస్తుంది. మెడ కండరాలు బిగువవుతాయి. చాలా జ్వరమూ వస్తుంది. కంటికి సంబంధించిన సమస్యలున్నప్పుడు, దృష్టి దోషం ఉన్నప్పుడూ తలనొప్పి రావడం సహజం. చాలా సేపు పుస్తకాలు చదవడం, అధికంగా పనిచేయడం, కంప్యూటర్, టీవీ ముందు ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల వస్తుంది. దృష్టి దోషాలుంటే సరైన కళ్ల జోడును వాడడం వల్ల తలనొప్పిని నివారించొచ్చు.

చిన్న పిల్లల్లో తలనొప్పి

స్కూలుకెళ్లే పిల్లల్లో చాలా మంది తలనొప్పితో బాధపడుతుంటారు. వారిలో సాధారణంగా జలుబు, జ్వరం వల్ల తలనొప్పి వస్తుంది. ఇది జలుబుతో పాటు తగ్గిపోతుంది. స్కూలు, పరీక్షలు, ఇంటి దగ్గర ఒత్తిడి వల్ల తలనొప్పి వస్తుంది. ఒక్కోసారి దృష్టి దోషాల వల్లా తలనొప్పి వస్తుంది. చిన్న పిల్లల్లో తలనొప్పి అనగానే పెద్దవాళ్ళు వాళ్ళకి ఏ బ్రెయిన్ ట్యూమర్ ఉన్నదోనని ఆందోళన వ్యక్తం చేస్తుంటారు. ఈ జబ్బు ఉన్నవారికి ఎక్కువ తలనొప్పి కలిగి ఉండటం, వాంతులు కావటం, కంటిచూపు మందగించటం, కాళ్ళు చేతులు పడిపోవటం వంటి లక్షణాలు ఉంటాయి. చిన్న పిల్లలకూ మైగ్రేన్ తలనొప్పి వచ్చే అవకాశం ఉంది ఎక్కువగా బాలికల్లో వస్తుంటుంది. కొన్ని ఆహార పదార్థాలు తలనొప్పిని ఎక్కువ చేస్తాయి. కడుపు నొప్పి, వాంతులు, అలసిపోవడం వంటివి మైగ్రేన్ లక్షణాలు. ఇన్ని రకాల జబ్బులు తలనొప్పికి దారితీస్తాయి. అందుకని తలనొప్పికి చికిత్స చేయడం కొన్ని సార్లు డాక్టర్‌కూ కష్టంగా మారుతుంది. ఎక్కువగా తలనొప్పి వచ్చినప్పుడు నాటు వైద్యాల వైపు వెళ్లకుండా డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. ❋









రుచి



రొయ్యలు - చింతచిగురు - వంకాయ కూర



సెనగపప్పు మసాలా కూర



ఎండుచేపల పులుసు



బనానా పూరీ

రొయ్యలు - చింతచిగురు - వంకాయ కూర

కావలసిన పదార్థాలు

రొయ్యలు - పావు కిలో, మసాలా పొడి - రెండుస్పూన్లు, వంకాయలు - పావు కిలో, చింతచిగురు - 125 గ్రాములు, ఉల్లిపాయలు - రెండు, కారం - రెండు స్పూన్లు, నూనె - 50 గ్రాములు, పచ్చిమిర్చి - నాలుగు, పసుపు - చిటికెడు, ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - ఒక కట్ట

తయారుచేసే విధానం

లేత వంకాయలు తీసుకోవాలి. బాగా కడిగి ముక్కలు కోసుకోండి. రొయ్యలు వొలిచి కడిగి వేరే పాత్రలో ఉంచుకోండి. చింతచిగురు బాగా నలపాలి. ఈ మూడు విడివిడిగా ఉంచండి. ఉల్లిపాయలు -పచ్చిమిర్చి ముక్కలు కోసుకోవాలి. కొత్తిమీర ముక్కలు చేసుకోవాలి. ఒక బాండీలో నూనె పోసి బాగా కాగాక రొయ్యలు వేయాలి. అవి దోరగా వేగాక ఉల్లిపాయలు -పచ్చిమిర్చి వేసి బాగా కలుపుతూ వేయించాలి. నీళ్ళలో ఉన్న వంకాయ ముక్కలు కూడా బాండీలో వేయాలి. ఒకసారి బాగా కలిపి ఉప్పు-పసుపు -కారం వేయండి. కొంచెం ఆగి చింతచిగురు వేసి ఎసరు పోయాలి. బాగా ఇగిరాక కొత్తిమీర వేసి దింపేయండి.

ఎండుచేపల పులుసు

కావలసిన పదార్థాలు

ఎండు చేపలు - పావుకిలో, మంచినూనె -50 గ్రాములు, చింతపండు- 25 గ్రాములు, కారం - రెండు స్పూన్లు, ఉల్లిపాయలు - రెండు, కొత్తిమీర - ఒక కట్ట, ఉప్పు- సరిపడా.

తయారుచేసే విధానం

ఉల్లిపాయలు-పచ్చిమీరపకాయలు ముక్కలు కోసి ఉంచాలి. ఎండు చేపల్ని శుభ్రం చేసి ముక్కలు కోసి ఉంచుకోవాలి. చింతపండును నీళ్లల్లో నాన బెట్టాలి. ఒక కళాయిలో నూనెపోసి బాగా కాగాక చేపముక్కల్ని వేయాలి. బాగా వేగాక ఉప్పు, కారం వేసి ఎసరు పోయాలి. ఉల్లిపాయలు ఉడికిన తరువాత చింతపండు పులుసు పోసి బాగా ఉడకనివ్వాలి. తరువాత కొత్తిమీర చల్లి కాసేపు వుంచి దింపేయాలి.

బనానా పూరీ

కావాల్సిన వస్తువులు

అరటిపళ్లు- 4, మైదా -ఒక కప్పు, వెన్న - ఒక టేబుల్ స్పూన్, నెయ్యి -2 కప్పులు, పటికబెల్లం- 100 గ్రాములు, యాలకులు- 10, బాదంపప్పు -1 చెంచా, కిస్‌మిస్- 1 చెంచా, జీడిపప్పు- 1చెంచా

చేసే పద్ధతి

తొక్కతీసి మెత్తగా గుజ్జు చేసుకోవాలి. అరటిపళ్లుపెద్దా చిన్నా సైజు వుంటాయి గనుక ఈ గుజ్జు ఒక కప్పు వుంటే మంచిది. ఇందులో వెన్న కలిపి మెత్తగా పిసకాలి. మూకుడులో కొద్దిగా నెయ్యివేసి మైదాపిండిని వేయించాలి. వేయించిన పిండి, అరటిపండు గుజ్జు కలిపి ముద్దగా చెయ్యాలి. పటికబెల్లం మెత్తగా పిండిలా దంచాలి. ఇది వేరేగా వుంచాలి. యాలకుపొడి వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్, తొక్కు తీసిన బాదంపప్పు అన్నీ వేసి బాగా కలపాలి. బూరెల మూకుడులో నెయ్యిపోసి బాగా మరగబెట్టాలి. పిండిలో సపోటా కాయంత తీసి అరిటాకుమీద వడల్లాగా పల్చగా పరచి దానిని నేతిలో దోరగా వేయించాలి. వేగిన పూరీలను తీసి పళ్లెంలో వుంచాలి. వేడిగా వుండగానే వాటిమీద పటికబెల్లం పొడి చల్లాలి. చల్లారాక తింటే ఎంతో బాగుంటాయి.

సెనగపప్పు మసాలా కూర

కావాల్సిన వస్తువులు

సెనగపప్పు- 2 కప్పులు, మసాలాపొడి- 1టీ స్పూను, మినపపప్పు- 1టీ స్పూన్, ఉప్పు- చాలినంత, పచ్చిమిర్చి- 6, ఎండుమిర్చి- 2, వెల్లుల్లి- 1, ఆవాలు- కొంచెం, అల్లం- చిన్న ముక్క, పసుపు- చిటికెడు, లవంగాలు- పది, ఉల్లిపాయ- 1, నూనె- 1టేబుల్ స్పూను.

చేసే పద్ధతి

సెనగపప్పు శుభ్రంగా కడిగి నానబెట్టి వుంచాలి. అందులో కొంచెం పసుపు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిరప ముక్కలు చితకకొట్టిన అల్లం వేసి వుడికించాలి. వుడుకుతుండగా ఉప్పు వెయ్యాలి. మరీ మెత్తగా వుడకకూడదు. పప్పు నొక్కితే విడిపోయేంతగా వుంటేచాలు. సరయిన పదునుకు ఉడికిన తర్వాత దించెయ్యాలి. మూకుడులో నూనె కాగనిచ్చి మినపపప్పు తురిమిన ఎండుమిర్చి, చితక్కొట్టిన వెల్లుల్లి, ఆవాలు, జీలకర్ర, లవంగాల పొడి వేసి వేయించాలి. చిటపటలాడుతుండగా ఉడికిన సెనగపప్పుతో తిరగమోత పెట్టాలి. వేడి చల్లారకుండా మసాలాపొడి చల్లి మూత పెడితే ఘాటుగా వుంటుంది.

కనిపెట్టండి చూద్దాం

హాయ్ చిన్నారులూ...ఇక్కడ కొన్ని వస్తువులు, ప్రాణులు, తినుబండారాలు వున్నాయి. మీరు వాటిని చిటికెలో కనిపెట్టాలి. ఇంతకీ అవేంటంటే...స్పూన్, ఉంగరం, కేకు ముక్క, కిరీటం, బాతు, క్యారెట్, పురుగు, సీల, తాళం, కూరగాయలు కోసుకునే చాకు, గోల్ఫ్ కర్ర, పువ్వు.



గాడిద పాట



ఓ గాడిద, ఒక నక్క మంచి స్నేహితులు. గాడిద పగలంతా ఓ రజకుడి దగ్గర పనిచేసి సాయంత్రానికి అలసి సొలసి నది ఒడ్డుకు చేరేది. అక్కడే నక్కతో కబుర్లు చెప్పకుంటూ కాలక్షేపం చేసేది. రెండూ కలిసి బాధలు పంచుకునేవి. అయితే ఆ పక్కనే దోసకాయల చేను వుంది. రెండూ కలిసి వెళ్లి హాయిగా కడుపునిండా దోసకాయలు తిని అక్కడే నిద్రపోయేవి. ఎప్పటిలానే ఆరోజుకూడా అలాగే వెళ్లాయి. తిన్నాయి. ఆరోజు రాత్రి వెన్నెల పిండారబోసినట్టుంది. అది చూసిన గాడిద మనసు ఎక్కడికో వెళ్లిపోయింది. నక్కతో అదే చెప్పింది. పైగా ప్రకృతి తెగ నచ్చేసిందనీ ఎంచక్కా గొంతు విప్పి పాట పాడాలనుందని చెప్పింది. ఆ మాట విన్న నక్క కంగారుపడిపోయి "మిత్రమా! నువ్వు ఆ పనిమాత్రం చేయకు. చిక్కుల్లో పడిపోతాం. దయచేసి వెళ్లిపోదాం" అంది. కానీ గాడిద మాత్రం వినిపించుకోకుండా "లేదు. నేను పాడాల్సిందే. నీ మాటలు వింటుంటే నాకో అనుమానం వస్తోంది. నువ్వు నాకు పాటలు రావనుకుంటున్నట్టున్నావు. నాకు పాటు బాగా వచ్చు. పాడాల్సిందే" అంది. కానీ నక్క మాత్రం "బాబోయ్ కాస్త ఆగు నేను కాపలావాళ్లు వస్తున్నారో ఏమో చూసొస్తాను" అని పరుగెత్తుకుంటూ వెళ్లింది. ఆ వెంటనే గాడిద తన గొంతెత్తి పాట అందుకుంది. ఆ వెంటనే కాపలావాళ్లు వచ్చి గాడిదను పట్టుకుని చావబాది చెవులు మూసినంత పనిచేశారు. చివరికి ముక్కుతూమూలుగుతున్న గాడిదను తోట బయటకు ఈడ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత మెల్లగా రంగప్రవేశం చేసిన నక్కను చూచి గాడిద మెల్లగా... "మిత్రమా...నీ మాట విననందుకు నాకు మంచి శాస్తే జరిగింది. నాకు పాటలు పాడడం రాకపోయినా పొగరు ప్రదర్శించినందుకు బాగానే అయ్యింది" అంటూ వాపోయింది.

ఎటునుంచి చూసినా ఆరే



ఫ్రెండ్స్! ఇక్కడ కొన్ని అంకెలు, గుర్తులు (X=+) వున్నాయికదా. అదేనర్రా! వీటిని వుపయోగించి మీరు రెండు వైపులా ఆరు వచ్చేలా చూడాలి. తెలీకపోతే మాత్రం మా సమాధానం చూడండే.

జవాబు: 2+2+2=3x2.



3 చదరాలు చేస్తారా!

ఇదిగో పిడుగులూ... ఇక్కడ కొన్ని ఆకారాలున్నాయికదా. వాటిని మీ ఇష్ట వచ్చినట్టు తిప్పండి. కాకపోతే చదరం ఆకారం మాత్రం రావాలి. ఇల నాలుగు చదరాలు చేయగలరేమో చూడండి. మాకేమో మూడ వస్తాయనిపిస్తోంది. అయితే ఆ మూడు ఏవో చెప్పండి.

జవాబు: ఎ,బి,డి

చుక్కలు కలిపేస్తే

ఆరు తేడాలు కనిపెట్టండే



రంగులు పులిమేద్దాం

నేర్చుకుందాం



కథ

మై బెస్ట్ ఫ్రెండ్

- వై. కుసుమకుమారి

సురేఖకు పెళ్లయి కొత్తగా అత్తవారింటికి వచ్చిన రెండోరోజే ఆమె పేరుతో ఒక ఉత్తరం వచ్చింది. అత్తవారింటిలో అంతా ఆశ్చర్యపోయారు. సురేఖ భర్త కవరు అందుకుని ఎందుకో ఆమెకు ఇచ్చేకంటే తెరిచిచూస్తే ఏదో తెలుస్తుందనుకుని చించి చూశాడు. విజయ అనే ఫ్రెండు రాసింది. ఆత్రంగా చదివాడు. హమ్మయ్య అనుకున్నాడు. పెళ్లికి ముందు ఏదైనా ఎఫైర్ ఉందేమో అని కంగారు పెరిగింది అతడికి. ఆకవర్ విప్పిచూశాక చప్పున చల్లారిపోయింది. తన భార్య గురించి ఇంత చీప్‌గా ఎందుకు ఆలోచించానా అని బాధపడుతూనే అందించాడు. "సారీ. సురేఖ నిన్ననే ఇక్కడకి వచ్చావు. అప్పుడే నీపేరుతో నీకుఉత్తరం వస్తుందని ఎవరూ అనుకోరు. అలాగే నేను కూడా అందుకే కవర్ విప్పేశాను" అని వివరణ ఇచ్చాడు.

సురేఖ ఆ లేఖ చదివి "నాబెస్టు ఫ్రెండు విజయ మనపెళ్లికి వచ్చింది. మీకు పరిచయం చేశాను. సన్నగా పీలగా ఉంటుంది. బి.ఏ. పాసయ్యింది" చెప్పి ఆలేఖను ఒకటికి రెండుసార్లు చదువుకుంది. అలా వారంతప్పించి వారం ఇన్‌లాండ్‌కవర్లు వస్తునే ఉండేవి. సురేఖ అందుకుని ఆత్రంగా చదువుకుని ఆనందిస్తుండేది.

అలా రెండేళ్లు గడిచిపోయాయి. ఒకసారి ఎప్పటిలా ఒక ఉత్తరం వచ్చింది. దాన్ని చదువుకుని అర్థంకాక ఆరాత్రి భర్తచేతిలో పెట్టింది "నాబెస్టుఫ్రెండు సవతితల్లి రాసింది. నాకు ఏమీఅర్థం కాలేదు. మీరు చదివి చెప్పగలరా?"అని అడిగింది.

ఉత్తరం చదివి అతడు పెద్దగా నవ్వేసి ఏముంది. అర్థంకాక పోవడానికి. మీవిజయకు మీఇంటికోడలు అయిపోదామని ఉంది అని చెప్పాడు.

సురేఖ ఆశ్చర్యపోయింది. "ఏమిటి మీరుచెప్పింది నిజమా?"

"మీవిజయతల్లి అదే సవతితల్లి రాసింది. మీకు విజయను చేసుకోవాలని ఉంటే వచ్చి మాట్లాడుతాం" అని అర్థంవచ్చేలా చుట్టు చేయితిప్పి ముక్కు పగలకొట్టుకున్నట్లుగానే రాశారు."

"అంటే కులాలు పట్టించుకోరన్నమాట. విజయ మాఇంటికివస్తే అన్నివిధాల మంచి జరుగుతుంది. కష్టంసుఖం తెలిసిన కుటుంబంలో ఉంది" సంబరపడింది సురేఖ.

"మీబెస్టుఫ్రెండురాక మీకు మంచి జరుగుతుందా అంటే ఎలా? పెద్దఎత్తున కట్నకానుకలతో వస్తుందా? వాటితో మీచెల్లెళ్లకు పెళ్లిళ్లు చేస్తారా?"

"ఛఛ అలాకాదు. విజయ ఆర్థికస్థితి అంతంతమాత్రమే. అందుకే కాలేజిలో చదువుకోకుండా ప్రయివేట్‌గా డిగ్రీపూర్తిచేసుకుంది. ఆ అమ్మాయి తీసుకువస్తే ఏదో తప్పదన్నట్టుగానే తెస్తుంది. వాటితో ఆపెళ్లి ఖర్చులు ఒడ్డెక్కిపోతాయి. తప్పితే మావాళ్లకు ఏమీ మేలు జరుగదు. నేను ఆశించినదేమిటీ అంటే మాఅన్న ఉద్యోగి. వాడు ఏదో తప్పదన్నట్లుగానే ఉంటున్నాడు. ఏవిషయంలో చొరవగా ఉండడు. మేము ఆరుగురుం అక్కచెల్లెల్లు, ముగ్గురు అన్నదమ్ములం. మాకున్న ఒకేఒక ఆధారం పాతకాలం లారీ. దాంతోనే బ్రతకాలి."

"నాకు ఇవన్నీ తెలుసు. నేను అడిగింది విజయ మీఇంటికి వస్తే మీకు ఏవిధంగా మంచి జరుగుతుంది."రిపీట్‌చేశాడా ప్రశ్నను.

"విజయ నేను చిన్నతనం నుంచి ఒకేచోట చదువుకున్నాం. మాఇంటికి వస్తూ పోతుండేది. మాఇంటిపరిస్థితి మొత్తం తెలుసు. మాఅమ్మానాన్నలు అమాయకులు. ఇప్పుడు కోడలిగా వస్తే నాతరువాత చెల్లెళ్లకు అదే పెద్దదిక్కు అవుతుంది. అందుకే అదిరావాలి అని కోరుకుంటున్నాను. చొరవగా మాట్లాడగలదు. ఆమెచేతులమీదుగా నాచెల్లెళ్ల పెళ్లిళ్లు అయిపోతాయి. ఆ ఆశ నాకుంది."

"మీఅన్నకు విజయ నచ్చుతుందో లేదో మీఅన్న రంగుఎక్కువ ఆమె చామనఛాయకదా మరెలా?"

"విజయ అంటే వాడికి ప్రాణం. వాడికి తెలిస్తే ముహూర్తం ఎప్పుడు పెడుతున్నారు అని అడుగుతాడు. సరే నేను మాఊరు వెళ్లి మాఅమ్మకు చెప్పి వస్తాను."అని చెప్పి ఆరాత్రి చాలాసేపటివరకు నిద్రపోకుండా ఆలోచిస్తూనే గడిపింది సురేఖ.

❀❀❀

చెప్పా పెట్టకుండా విచ్చేసిన కూతురును చూసి తల్లితండ్రులు కళ్లు పెద్దవి చేశారు. అప్పుడు తాను సడన్‌గా విచ్చేయడానికి కారణం చెప్పింది. విజయ సవతితల్లి రాసిన ఉత్తరం చూపింది. అందులో మర్మం ముడివిప్పింది. అప్పుడు ఆఇంట్లో తర్జనభర్జన మొదలయ్యింది. విజయ ఖరాఖండిగా ఉంటుంది. చిన్నతనంలోనే సవతితల్లితో బెడిసి ఒకసారి నిద్రమాత్రలు వేసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. అవన్నీ సమీక్షించుకుని ఏమి చేద్దామని అంతా అవునూ కాదూ అని ఆలో చనల్లో మునిగితేలారు.

అప్పుడు సురేఖ అందరికి సమాధానపరిచి "నాకున్న ఫ్రెండ్సులో బెస్టుఫ్రెండు విజయ. అప్పుడెప్పుడో చిన్నతనంలో తెలియక నిద్రమాత్రలు మింగింది. సవతితల్లితో సరిపడేదికాదు. ఇక మనింటివిషయాలు అన్నీతెలిసిన విజయ కోడలిగా ఇంటికి వస్తే అన్న ముభావంగా ఉండదు. నాతరువాత అమ్మాయిలకు పెళ్లిళ్లు బాధ్యతగా విజయ తోడుతో చేస్తాడు. అందుకే నేను ఆమెను కోరుకుంటున్నాను. పైగా ఆమె అంటే అన్నకు చిన్నప్పట్నించి ఇష్టమే." అని చెప్పింది.

సురేఖ మాటలను ఎవరూ కాదనలేకపోయారు. ఏదో ఆవేశంతో చిన్నతనం కారణంగా అప్పుడెప్పుడో ఆత్మహత్యవరకు వెళ్లింది. ఇప్పుడు ఎంతో పరిపక్వతతో ఉంది. పైగా స్నేహితురాలి ఇంటికి వచ్చి చక్కదిద్దుతుందనుకుని వెంటనే ఒకఉత్తరం వేశారు. అందులో మీతో సంబంధం కలుపుకోవడం మాకుఇష్టమే అని రాశారు.

ఆమరుసటివారం విజయకుటుంబీకులు వచ్చిమాట్లాడుకున్నారు. అప్పుడే సురేఖ భర్త ఒకలేఖ సురేఖ తల్లితండ్రులకు రాశాడు. ముందు పెళ్లీడు ఆడపిల్లలు మరిఇద్దరు మీఇంట్లోసిద్ధంగా ఉన్నారు. వారికి చేశాక అప్పుడు ఇంట్లో అబ్బాయికి చేయండి. ఆలేఖ అందుకుని ఇంటిల్లిపాది కోపం అయిపోయారు. ఇంటి అల్లుడుకి ఎందుకు ఈ పెత్తనపుమాటలు అని అనుకున్నారు. సురేఖకు ఆఉత్తరం గురించి చెప్పి నీభర్తకు ఎందుకు లేనిపోని విషయాలు అని పెళ్లికి సిద్ధంగా ఉన్న సురేఖచెల్లెళ్లు నిలదీసినంతపని చేశారు. ముందు అన్నపెళ్లి కానివ్వు ఆవచ్చింది మనవిజయే. ఆఇద్దరు కలిసి మాఇద్దరికి ఇలా అంటే అలా పెళ్లి చేసేస్తారు. అని

విజయ ఇప్పుడు నాచెల్లెళ్ల గురించి
ఏముంటుందో మీకు తెలుసా? రెండో పెళ్లివాడే
వస్తాడు. వారికి పెళ్లీడు దాటిపోయింది అని
నాముఖంముందే చెబుతోంది. ఏమీలేనిదాన్ని
కోరితెచ్చుకుని మామెడకు చుట్టుకున్నాం.ఇప్పుడు
అనుభవిస్తున్నాం. విజయ అడుగుపెట్టింది. మాకు
మాకుటుంబానికి తీవ్రనష్టాలు ఒకదానిమీద ఒకటి వచ్చి
పడ్డాయి.నాతండ్రి అందివచ్చిన కొడుకు
చేజారిపోయాడని తానొక్కడే మిగిలినపిల్లలకు
ఏమీచేయలేనిస్థితిలో మానసికాందోళనతో మరణాన్ని
కొనితెచ్చుకున్నాడు.

విజయమీద నమ్మకాన్ని భూతద్దంలో చూసుకుని మరీ చెప్పారు. పెళ్లిరోజు ఖరారు అయిపోయింది.

సింహాచలంలో పెళ్లి జరిగిపోయింది.

విజయ సురేఖ పుట్టింటిలో కుడిపాదం పెట్టింది. సురేఖ పొంగిపోయింది.ఇద్దరు చాలాసేపు మాట్లాడుకున్నారు. సురేఖ బెస్టుఫ్రెండును కౌగిలించుకుని నేను అత్తారింటికి వెడితే నీవు నాపుట్టింటికి వచ్చావు ఇక్కడ నేను లేకపోయినా నీవున్నందుకు అమాయకులైన నాతల్లితండ్రుల గురించి నాకెలాంటి బాధ ఉండదు. నాచెల్లెళ్లను నువ్వు చూసుకో. వారికి అన్ని దగ్గరుండి చూసుకో! మాఅన్న అంటీముట్టనట్టు ఉంటాడు. అందుకే నీరాకకోసం నేను ఎంతో తపనపడ్డాను."

సురేఖా! నాకు చిన్నప్పట్నించి నీవు తెలుసు. నీఇల్లు నీచెల్లెల్లు అంతా నాకు బాగాతెలియడం వలన నేను చేయాల్సింది చేస్తాను నన్నునమ్ము."తను వచ్చింది అందుకే అన్నట్టుగా చెప్పింది.

విజయభర్తకు ఊళ్లోనే ఎల్.ఐ.సి. ఆఫీసు ఉద్యోగం. అతడు సాయంత్రానికి ఆఫీసునుంచి వచ్చాక కొత్తదంపతులు ఇద్దరు ఢీఅంటే ఢీ అనిఫైట్లుచేయడం మొదలుపెట్టుకుని ఉన్న మూడుగదుల ఇంటిలో నానా బీభత్సం చేసుకుంటూ పోతూ ఇంటిల్లిపాదిని అయోమయంలోకి నెట్టారు. ఇది తొలినెలల్లో జరిగిన వినోదక్రీడ. దాంతో ఇంటిల్లిపాదీ బెంబేలుపడిపోయి కూతురుకు ఉత్తరం ఒకటి వేశారు. మీబెస్టుఫ్రెండు వచ్చిన నాటినుంచి రోజు రాత్రివేళల్లో కీచులాటలతో కొన్నిగంటలు అలకలతో గడుపుతోంది. పెళ్లాంతో పోరిన తరువాత మీఅన్న తిండి తినకుండా నిద్రపోతున్నాడు. ఇక విజయకూడా తినకుండా నిద్రపోతోంది. ఇదేమిటమ్మా ఇలాఉంది. మనం ఎంతో మేలు జరుగుతుంది అని విజయ అనే కుంపటిని తెచ్చుకున్నాం ఇలా ఆపిల్ల ఇంటిల్లిపాది మనశ్శాంతిలేకుండా ప్రవర్తిస్తోంది.

తొలిసారి ఆఉత్తరం చదివి సురేఖ అవాక్కయ్యింది. అప్పుడే అడిగాడు భర్తకూడా నీకు వారం వారం క్రమంతప్పకుండా విజయ ఉత్తరాలు రాసేది.ఇప్పుడు అలారాయడం లేదు.మరి నీబెస్టుఫ్రెండు అని చెప్పావు.నీఇంటిలో అడుగెట్టాక ఆమెలో ఏదోమార్పు వచ్చి నట్టుంది." అని నవ్వాడు.ఆమాటలు ఎందుకో సురేఖకు ములుకుల్లా గుచ్చాయి.

తాను విజయ విషయంలో పొరపడ్డాను అని మనస్సులో అనుకుంది. అక్కడికి ఒకనెలలో మరోఉత్తరం తల్లి రాయగా సురేఖ చదివింది.నీబెస్టుఫ్రెండు 200కి॥మీ॥దూరంలో మీఅన్నకు బదిలీకి ఎప్లై చేయించింది. ఆర్డర్సు వచ్చేశాయి. వారు తుని వెళుతున్నారు.

సురేఖ గుండెలు అదిరాయి. వెంటనే విజయకు ఉత్తరం రాసింది. "నువ్వు చేస్తుంది ఏమిటి?నాకుటుంబాన్ని నీవు అన్నివిధాలుగా ఆదుకుంటావని ఎంతమంది కాదన్నా తక్కువకట్నానికి పెళ్లి జరిపి నిన్ను మాఇంటికితెచ్చాను. నీవు మాఅన్నయ్యకలిసి నాచెల్లెళ్లకు పెళ్లిళ్లు చేసి పంపుతారని ఆశించాను. నీవు అలా చేయకుండా ఈరోజు మాకు పెద్దదిక్కుగా ఉన్న అన్నను బదిలీపెట్టించి తీసుకుపోతున్నావా? నీకిదితగునా?నీవిలా ఊసరవెల్లి అయిపోతావని కలలోకూడా అనుకోలేదు. చేజేతులా పెద్దతప్పు చేశాను

ఆఉత్తరానికి విజయ బదులు ఇవ్వనేలేదు.

సురేఖ ఏదోఒకేషన్ పెట్టుకుని పుట్టింటికి వెళ్లి విజయకు నచ్చ జెప్పుదామంటే అసలు మాట్లాడలేదు.సరికదా వచ్చావు ఇక ఎప్పుడు వెడతావు అన్నట్లుగానే చూసింది.అక్కడికి కొద్దిరోజుల్లో అనుకున్నది సాధించాను అన్నట్టుగానే విజయభర్తను తీసుకుని దూరంగా వెళ్లిపోయింది.

తనకుటుంబానికి డబ్బునెలసరి ఇవ్వాల్సింది ఇవ్వకుండా సైంధవ పాత్రను పోషించింది. ఊహించనవిధంగా కోడలిపాత్రను చక్కగా పోషించి ఆఇంటికి ఆర్థికదిక్కుగా ఉన్న వాడిని తీసుకుని దూరంగా వెళ్లిపోయింది.సురేఖ పుట్టింట శిరోభారం ఎక్కువయ్యింది. వారి ఆశలు అడియాశలయ్యాయి. పెళ్లిళ్లకు ఉన్న అమ్మాయిలు తల్లితండ్రులకు గుండెలమీద కుంపట్లు అయ్యారు. అందివచ్చిన కొడుకు చేజారిపోవడంతో తండ్రికి మానసికాందోళన ఎక్కువయిపోయి ఏడేళ్లపాటు ఆర్థికఇబ్బందులలో కొట్టుమిట్టాడి చివరకి రోగాలు పాలయి, తనువు చాలించేస్థితికి చేరుకుని చనిపోయాడు.అప్పుడు ఏదో వచ్చాం కర్మకాండలు చేశామన్నట్టుగానే చేసుకునిపోయారు విజయ దంపతులు. ఇప్పుడు ఏకంగా ఆఇల్లు పూర్తిగా నిరాధారమైనస్థితి పూటకు వెతుక్కోవాల్సిన పరిస్థితిలో మిగిలిపోయింది. మగదిక్కుగా మిగిలిన విజయ మరుదులు ఇద్దరూ చిన్నతనం కారణంగా ఉన్న లారీ వ్యాపారం చేయడం వారికి సాధ్యంకాలేదు.

సురేఖ అత్తారింటిలో ఉందన్నమాటేగాని ఆమెకు పుట్టిల్లు బెంగ పూర్తిగా ఆవహించింది. అప్పుడు భర్త ఒకింత ఓదార్చి "ఆనాడు నేను మీఅన్నపెళ్లికిముందు ఒక ఉత్తరం రాసాను. అందుకు నీచెల్లెళ్లే నన్ను తప్పుపట్టారు. నిన్ను అడిగాను విజయ గురించి నీవుగొప్పగా చెప్పావు. ఆమె నాబెస్టుఫ్రెండు అని ఢంకా బజాయించావు. సరే ఇక జరగాల్సింది చూడడమే తప్ప మనం చేయగలిగింది ఏమీలేదు."

సురేఖ కళ్లు వర్షించాయి.భర్తముఖం చూడలేకపోయింది.

"నేను విజయను మాఅన్నకు ఇచ్చి చేయడానికి అసలుకారణం అదికాదు. విజయకు ఇద్దరు తమ్ముళ్లున్నారు. వారు ఇంజనీర్లు చదువు కున్నారు. నాచెల్లెళ్లకు ఈడు జోడు సరిపోతారు. ఆ ఆశతో నేను చేశాను. అయితే నేను ఈమధ్య నాపుట్టింటికి వెళ్లేది ఈవిషయాలు మాట్లాడ్డానికే. ఎలాగైనా నీతమ్ముళ్లతో నాచెల్లెళ్ల పెళ్లి అయ్యేట్టుచూడు. నీసవతి తల్లితో మాట్లాడు అనికోరాను. విజయలో నిలువెత్తు విషముంది. నాతో అలాగే అని చెప్పేసి కొన్నాళ్ల తరువాత నాతమ్ముళ్లకు చెబితే ఈకుండ మార్పు సంబంధాలువద్దు అంటున్నారు అని నాతో చెప్పేసి మరో మాటకు అవకాశంలేకుండా వెళ్లిపోయేది" అని కళ్లుతుడుచుకుంది.

సురేఖను భర్త మరోసారి ఓదార్చాడు. ఏదీదాచుకోలేకపోయింది. మళ్లీ గొంతువిప్పి చెప్పింది.

"ఆ విజయ ఇప్పుడు నాచెల్లెళ్ల గురించి ఏముంటుందో మీకు తెలుసా? రెండో పెళ్లివాడే వస్తాడు. వారికి పెళ్లీడు దాటిపోయింది అని నాముఖంముందే చెబుతోంది. ఏమీలేనిదాన్ని కోరితెచ్చుకుని మామెడకు చుట్టుకున్నాం.ఇప్పుడు అనుభవిస్తున్నాం. విజయ అడుగు పెట్టింది. మాకు మాకుటుంబానికి తీవ్రనష్టాలు ఒకదానిమీద ఒకటి వచ్చి పడ్డాయి.నాతండ్రి అందివచ్చిన కొడుకు చేజారిపోయాడని తానొక్కడే మిగిలినపిల్లలకు ఏమీచేయలేనిస్థితిలో మానసికాందోళనతో మరణాన్ని కొనితెచ్చుకున్నాడు. నాచెల్లెళ్ల భవిష్యత్తు నీటిబుడగలుగా మిగిలాయి."

"సురేఖ నామాట విను జరిగిందేదో జరిగిపోయింది. ఇక మీరు చేయాల్సింది ఎలాగైనా ఒక్కొక్కరిని గడపదాటించడమే." అని ఓదార్పుగానే చెప్పాడు.

అక్కడికి కొద్దినెలల్లో ఒకచెల్లికి తెలిసినకుర్రాడే పెళ్లిచేసుకుంటానని ముందుకు వస్తే పెళ్లిఖర్చులు అతికష్టంమీద ఇచ్చిపోయారు విజయదంపతులు. అలా మరో రెండు పెళ్లిళ్లకు పెళ్లిఖర్చులు తృణమో పణమో ఇవ్వడంతో వారి పనిసరి.ఆ సంబంధాలు కూడా నాసిరకమైనవి. ఇంత తిండిపెడితేచాలు అనేకుర్రాళ్లతో జరిగిపోయాయి.అన్న పెద్దఆఫీసర్ మాకు ఆఫీసర్ సంబంధాలు చేస్తాడని ఆపిచ్చి చెల్లెళ్లు కలలు కన్నారు. కానీ, ఏఒక్కరి కలా సఫలంకాలేదు. సామాన్య జీవితాలతో ముడిపడ్డాయి. విజయ మాత్రం తనకెవరు అడిగినా సురేఖ నాకు బెస్టుఫ్రెండు అని చెబుతుంది. ఇద్దరం ఒకప్పుడు ఒకేకంచం ఒకేమంచం అని ప్రాణస్నేహితులమని చెబుతుంది. సురేఖ మాత్రం విజయ గురించి ఎవరైనా అడిగితే గతంలోకి వెళ్లిపోయి ఒకింత మానసికాందోళనకు గురవుతుంది.

సినిమా కబుర్లు

విలన్‌గా.. మనీషా...

నేపాల్ ముద్దుగుమ్మ మనీషా కోయిరాలా గుర్తుందా! అదేనండీ 'బొంబే, దిల్‌సే...' లాంటి హిట్ చిత్రాల్లో తన ప్రతిభాపాటవాలను ప్రదర్శించి బాలీవుడ్‌ను ఏలిన నటి!! అయినా ఆమెను అప్పుడే ఎలా మర్చిపోతారులెండి! మన తెలుగు, తమిళ చిత్రాల్లో కూడా ప్రముఖంగానే కనిపించిన తార కదా. ఆ మాత్రం గుర్తు లేకుండా ఎలా వుంటుంది? 'ఆమె ఇప్పుడు సీన్‌లో లేదు కదా! ఇంత పొడుగు ఉపోద్ఘాతం ఎందుకు?' అంటారా!? మీరు అక్కడ కట్ చేస్తే మేం ఎంట్రీ ఇస్తాం. ప్రముఖ దర్శకుడు మణిరత్నం తాజా చిత్రం 'రావణ్'లో మనీషా ఓ ఛాన్స్ కొట్టేసింది. అదేంటనుకుంటున్నారు? విలన్‌గా. 'ఓస్! ఇంతకాలం తర్వాత రీఎంట్రీ ఇస్తూ...విలన్‌గా రావడమేంటీ?' అనుకుంటున్నారా! ఎలాంటి సన్నివేశాన్నయినా ఇట్టే రక్తికట్టించగల సత్తా వున్న మనీషా లాంటి సీనియర్ నటికి ఏ పాత్ర అయినా ఒకటేనండీ. 'లైట్స్ ఆన్! స్టార్ట్ కెమెరా...యాక్షన్' అనగానే ఇలా జీవించేస్తుంది రోల్‌లో. కాదంటారా! అయినా ఇంత చర్చ ఎందుకండీ. విడుదలయ్యాక వెండితెరమీద చూద్దాం.

అమీర్ మనసుపడ్డ పాత్ర

అమీర్‌ఖాన్ గురించి కొత్తగా పరిచయం చేయాలా చెప్పండి! బాలీవుడ్‌లో పర్‌ఫెక్ట్ హీరో ఎవరంటే ఈ పేరే చెప్పేస్తారు. లగాన్, రంగ్‌దే బసంతీ, తారే జమీన్‌పర్, గజిని... ఇలా అమీర్ నటించిన ఏ చిత్రమైనా సూపర్‌గా ఆడేసింది కదా. మరి అలాంటి నటుడికి 'ఇదిగో ఈ పాత్ర చేస్తే బావుంటుంది' అని ఎప్పుడైనా అనిపిస్తే...అది ఏమై వుంటుందంటారు? ఈ మధ్య గజిని సక్సెస్ అయ్యాక మీడియా వాళ్లతో మనసు విప్పి మాట్లాడాడు అమీర్. సందు దొరికితే రిపోర్టర్లు ఊరుకుంటారా చెప్పండి. మనసు మూలల్లో ఎక్కడో దాచిపెట్టుకున్న రహస్యాలనైనా ఇలా పట్టేసి అలా లాక్కొచ్చేయరూ! అదే చేశారామధ్య. ఆ మాటల్లో పడి తనకు మహాభారత కథ అంటే ఇష్టమని చెప్పాడు అమీర్. అయితే అంత మంచి కథను చిత్రీకరించాలంటే చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంటుందని కూడా అన్నాడు. మరైతే అందులో మన అమీర్ ఏ పాత్ర పోషిస్తే బాగుంటుంది? కర్ణుడిగానా? అర్జునుడిగానా? ఊహూ...అవేవీ కావు. ఎందుకంటే అమీర్ ఆరడుగులవాడు కాదుకదా. అందుకే ఒక చక్కటి పాత్రను ఎంచుకున్నాడు. అదేంటంటే... చెరగని చిరునవ్వుల చిరునామా 'శ్రీ కృష్ణుడు' పాత్ర. అదైతే అమీర్‌కు సరిగ్గా సూటవుతుందికదూ. ఆ చిత్రంతో అయినా మనకు ఆస్కార్ అందుతుంది...చూద్దాం!

సినీ స్టార్స్ అన్నాక బోలెడన్ని రకాల రోల్స్ చేయాల్సివస్తుంది. 'ఇదిగో నేను ఇలాంటివైతేనే చేస్తాను. ఇలాంటి బట్టలే వేసుకుంటాను. ఇలాంటి కొప్పు అయితేనే ఓకే. లేకపోతే నో' అనడానికి లేదు. ఏ పాత్ర అయినా చేయగలగాలి. ఎలాంటి కాస్ట్యూమ్ అయినా వేసుకోవాలి. ఎలాంటి హెయిర్ స్టైయిల్‌కయినా ఓకే చెప్పాలి. లేకపోతే తట్టాబుట్టా చంకన పెట్టుకొని ఇంటికి పోవాల్సిందే. పెద్ద పెద్ద నటులు కూడా పాత్రకు తగ్గట్టుగా శరీరాన్ని పెంచడం, తగ్గించడం చేస్తుంటారు. మన కమల్‌హాసన్, షబానా అజ్మీనే చూడండి. అవసరమై గుండు కూడా చేయించుకున్నారుకదా. శిల్పాషెట్టికి కూడా అలాంటి అవసరమే వచ్చిపడింది ఇటీవల. ఓ పాత్రకు గుండు చేయించుకోవాల్సి వచ్చింది. సహజంగా వుంటుందికదా అని పొడవుకాళ్ల సుందరి ఓకే చెప్పేసింది. కాకపోతే ఆ విషయం తెలిసిన పెద్దలు కొందరు ఆవిడ దగ్గరకెళ్లి సవినయంగా 'మేడమ్‌జీ! మీతో మేం కుదుర్చుకున్న ఒప్పందాలకు గుండు ఆటంకం అవుతుంది. మామీద దయతో కాస్త ఆ గుండు అభిప్రాయాన్ని మార్చుకోండి' అని మొరపెట్టుకున్నారంట. వీరి దీన వదనాలను చూచి కరిగిన పొడవాటి దేవత ఓకే చెప్పింది. అలాగే స్క్రిప్టు డిమాండ్ చేసిన ప్రకారం గుండు సీన్‌లో కూడా ఎంచక్కా గుండుతో నటించేసింది. కంగారుపడకండి. విగ్గు సాయంతో లెండి. ఏంటి మీరు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోంది! అదేం లేదా! అలా అయితే ఓకే.

గుండుకు ఓకే!

అందాల కిరీటం సంపాదించిన వారికి చిత్రసీమలో ఇబ్బడిముబ్బడిగా అవకాశాలు వచ్చిపడడం ఇవాళ కొత్త కాదు కదా. అదేనండీ మిస్ ఆంధ్రా, మిస్ ఇండియా, మిస్ వరల్డ్, మిస్ యూనివర్స్...కిరీటాలు పొందినవారు ఎంతమంది లేరు మన చిత్రసీమలో. ఎక్కడికక్కడ ప్రాంతీయ చిత్రాలతో పాటు బాలీవుడ్‌లోనూ ఛాన్సులు కొట్టేసి అదృష్టాన్ని పరీక్షించుకుంటుంటారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే కేస్ కొంచెం విచిత్రమైనది. మిస్ యు.కెగా ఎంపికైన బ్రూక్ జాన్సన్ చూపు మన బాలీవుడ్‌మీద పడింది. అందగత్తె తల్చుకుంటే అవకాశాలకు కొదవా చెప్పండి. పునీత్ ఇస్సార్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'నిశ్చయ్ కర్ అప్నీ జీత్ కరు' చిత్రంలో ఛాన్స్ కొట్టేసింది. అయితే హీరో మాత్రం కొత్తవాడు. అయినా! ఎంతమంది రాలేదు మన చిత్రసీమలోకి అందులో ఈమే ఒకటి. బెస్ట్ ఆఫ్ లక్ మిస్ బ్రూక్.

బాలీవుడ్‌లో బ్రిటన్ అందాలరాణి

హోలికుని ప్రాయోపవేశం

- మాల్యశ్రీ

హోలికుడు ప్రాయోపవేశం
చేస్తున్నాడీ వేళ - ఈ నేల
అన్నదాన కర్తకే
అన్నంలేని అధోగతి
అప్పుల అడకత్తెరలో
శిరచ్ఛేదం చేసుకొంటున్న దుస్థితి...
దేశానికే వెన్నెముకైన
క్షేత్ర పాలకునికి
విధించబడ్డ చిత్రవధ...
వడ్డీ షైలాకుల గడ్డపారల పోట్లకు
ప్రకృతి బిడ్డల పేద గుండెలు
బద్దలవుతున్న గడ్డుకాలం..
ఈ గడ్డని దున్ని
భూమి బిడ్డల్ని గాచే
ఆధునిక బలరాముని ఆత్మబలం
బ్యాంకు బాబుల జబర్దస్తీ జప్తులతో
బదాబదలై
నీరు గారిపోతుంది...
ఆత్మగౌరవం అవమానాగ్నిచ్ఛటల్లో
ఆజ్యంగా మండిపోతుంది
ఆశామయ హరిత సువర్ణం
అంతులేని పురుగు దండు దాడికి
పూరాగా ఆహారమై అదృశ్యమవుతుంది
కొస మెరుపుగా
తెల్ల బంగారం తళుకు సింగారానికి భ్రమసి
ఉన్నదంతా ఊడ్చిపెట్టి
కబళానికి కట్టుకునే వస్త్రానికీ దూరమై
కన్నవాళ్ల కట్టుకున్న వాళ్ల
కళ్లల్లో కన్నీళ్లు చూడలేక
కడసారి తరుణోపాయంగా
పురుగు మందు నాశ్రయించిన
ప్రకృతి బిడ్డ -పుడమి పుత్రుడు
ఆత్మాహుతి ద్వారా
అభిశంసిస్తునాడీ వ్యవస్థని..
ప్రాయోపవేశం ద్వారా
శపిస్తున్నాడీ దురవస్తని...



కవిత్వమ్

మనుష్యులంతా ఒకటి కాదు

-అడిగోపుల వెంకటరత్నమ్

తనకు తానే మేల్కొల్పులు పాడుకుంటూ
కర్తవ్యం నెత్తికెత్తు కుంటాడు
నిద్రించే వాళ్ళకు సుప్రభాతం పాడుతూ
మనిషి విసర్జించిన అశుద్ధాన్ని తుడిచి
మనుషుల్ని శుద్ధి చేస్తుంటాడు!
చిత్రకారుడైనా చరిత్రకారుడైనా!
పసిపాపైనా ఇల్లాలైనా
ధనికుడైనా దరిద్రనారాయణుడైనా
ముదుసలైనా యువకుడైనా
శాశ్వత నిద్రలోకి సాగిపోయాక
పార్థివ శరీరాన్ని అతడు
భూగర్భంలో భద్రం చేస్తాడు
చితికి నిప్పంటించిన రక్త సంబంధం
చీకటి తరిమేలోగా ఇంటికి చేరితే
కపాలం పగిలే వరకు కార్యోన్ముఖుడై
కాయానికి కాపలా కాస్తాడు!
ఆరుగాలం శ్రమించిన పశువు
పంచపాకలో కడతేరితే
కాటికి చేర్చి అతడు
గాటిని శుభ్రపరుస్తాడు
ఎత్తు మడమల కిర్రు చెప్పులు
యజమానికి నజరానా ఇస్తాడు!
చేద బావి తోడి
ఇంటి తొట్లను చెరువులు చేస్తాడు
మోతకు మించిన గడ్డి మోపును
మోరెత్తిన పశువుల ముంగిట పరుస్తాడు
అపరాత్రి పంట కాల్వకు వొడ్డేసి
పైరుకు మళ్లిస్తాడు!
మనుషుల్లో మనిషి అతడు
మనుషులంతా ఒకటి కాదనే మనుషుల
మధ్య జీవిస్తుంటాడు!

అట్టమీది కథ

రాగ మాంత్రికుడు
జగన్మోహనుడు

హెచ్. రమేష్ బాబు

రెహమాన్ సంగీతంలో ప్రత్యేకత ఏముంది? అతనో సాదా సీదా జింగిల్ కంపోజర్ (యాడ్ మ్యూజిషియన్)

-నదీం శ్రవణ్

సినీ సంగీతం కూర్చే వారికి ఆయా భాషల్లో బాగా ప్రవేశం వుండాలి. అప్పుడే మ్యూజిక్ పండుతుంది. మెహదిహసన్, గులాం ఆలీ, జగ్జీత్‌సింగ్ లాంటి వారి గజల్స్ ప్రాచుర్యం పొందడానికి సంగీత దర్శకులకు వాటిలోని సారం తెలియడమే కారణం. మరి హిందీ రాని రెహమాన్ హిందీ చిత్రాలకు సరైన సంగీతం ఏలా కూరుస్తాడు.

-పండిట్ శివకుమార్‌శర్మ

రెహమాన్‌ను సంగీత దర్శకుడు అనే బదులు నిర్వాహకుడు అంటే బాగుంటుంది. ఎందుకంటే ఆయన పాటల్లో సాహిత్యం కన్న సంగీతం ఎక్కువగా వినిపిస్తుంది. ఆయన పాటల్లో మాటలుండవు. ఉన్నా అవి అర్థం కావు

- గీతకర్త సమీర్

ఇటీవలి భారతీయ సంచలనంగా అనునిత్యం వార్తల్లో ఉంటున్న ఎ ఆర్ రెహమాన్ గురించి 1995 నాటికి బాలీవుడ్‌లో పేరున్న గీత, సంగీతకర్తల వ్యంగ్యోక్తులివి. ఇవేమీ రెహమాన్ సంగీత జైత్రయాత్రను ఎక్కడా ఆపలేకపోయాయి. అప్పటికే ఆయన సంగీతం అందించిన 'రోజా', 'బొంబాయి' క్యాసెట్లు లక్షలాదిగా అమ్ముడయ్యాయి. అలా ఆనాడు అవాకులు పేలిన వారు ఊహించి ఉండకపోవచ్చు- రెహమాన్ తన సంగీత సంచలనంతో తొలి గోల్డెన్‌గ్లోబ్ అవార్డులు అందుకుని, ఆస్కార్‌కు మూడు నామినేషన్లు పొందుతాడని.

హిందీ చిత్రసీమలో సంగీత దర్శకులుగా నిలబడాలంటే అంత తేలిక కాదు. ఏ ఎస్‌డి బర్మన్‌కో, చిత్రగుప్తకో, జమాల్‌సేన్‌కో, రోషన్‌కో కొడుగ్గా పుడితేనో, ఉత్తర భారతీయుడైతేనో ప్రమోటింగ్ అవకాశం ఉంటుంది. మన రెహమాన్ అలా కాదు. అనునిత్యం దక్షిణభారతీయులంటే వివక్ష చూపే బాలీవుడ్‌లో నెగ్గుకొచ్చాడు. కానీ ఆయన చెన్నైలో ఒక సాధారణ కుటుంబంలో పుట్టి సినీ పరమపదసోపాన పటంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకొచ్చిన ప్రజ్ఞాశాలి.

రెహమాన్ 1992 నుండి ఒకటిన్నర దశాబ్దంపైగా తన సంగీత ప్రతిభావ్యుత్పత్తులతో నిరంతర విజయాలతో వార్తల్లో ఉంటూనే ఉన్నారు. ఇప్పుడు రెహమాన్ ఒక్కసారిగా విశ్వఖ్యాతికి అర్హుడై భారతీయ సినీసంగీత కళా వైభవాన్ని ఆస్కార్ వద్దకు చేర్చిన ఘనతను దక్కించుకున్నాడు.

తమిళ, తెలుగు, హిందీ, ఆంగ్ల, చైనీస్ తదితర బహుభాషాచిత్రాల సంగీత దర్శకుడుగా నేడొక వెలుగు వెలుగుతున్న రెహమాన్ జీవితం వడ్డించిన విస్తరి కాదు. ఆయన పదేళ్లకే ఎన్ని కష్టాలో పడాలో, ఎంత సంఘర్షణను అనుభవించాలో, ఎన్ని కన్నీళ్లుకార్చాలో అన్నీ చేసేశాడు. అయితేనేం పైకి ఎదిగేందుకు తను పడ్డ ఒక్కో కష్టాన్ని ఒక్కో మెట్టుగా మలుచుకుని సృజనాత్మకతే ఆలంబనగా తన స్వరయానాన్ని కొనసాగించాడు.

బాల్యం కష్టాలమయం

నాటి మద్రాసులో మళయాల సినీసంగీత దర్శకుడుగా పేరొందిన ఆర్ కె. శేఖర్ కుమారుడే రెహమాన్. శేఖర్ జాతీయ అవార్డుపొందిన చెమీన్ చిత్రానికి సహాయసంగీత దర్శకుడుగా పని చేసి ఉన్నాడు. మూడేళ్లకే తండ్రి వద్ద అసిస్టెంటుగా చేరి గిటార్, కీబోర్డు ప్లేచేసేవాడు రెహమాన్. తొమ్మిదేళ్ల వయస్సులోనే కుటుంబానికి పేదరికాన్ని వదిలి తండ్రి మరణించడంతో రెహమాన్ ఆ కుటుంబ పోషణాభారాన్ని పసితనంలోనే తలకెత్తుకున్నాడు. తండ్రి 150 చిత్రాలకు సంగీతం చేసినా కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులే ఉండేవి. రెహమాన్ రమేష్‌నాయుడు, ఎంఎస్ విశ్వనాథన్-రామ్మూర్తి, ఇళయరాజాల వద్ద ఆర్కెస్ట్రాలో పని చేశాడు. చదువు ఇంటర్ కూడా దాటలేదు. కారణం ఇల్లు గడపాలి, సంగీతం చేయాలనే ధ్యాసే. టీచర్లు ఎంత చెప్పినా చదువును వదలక తప్పలేదు. లండన్‌లోని 'ట్రినిటీ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్' వారి స్కాలర్‌షిప్ రావడం రెహమాన్ సంగీతప్రతిభకు, మ్యూజికల్ ఎక్స్‌పర్‌మెంట్స్‌కి తొలి మలుపు దక్కినట్లయింది.

దిలీప్ కుమార్ ... రెహమాన్ ఎలా అయ్యాడు?

ఇంతలో చెల్లెలి ఆరోగ్యం దెబ్బతిని మృత్యుముఖంలోకి వెళ్లింది. ఏ మందులకూ తగ్గలేదు. ఆ ఆపత్కాలంలో తన కుటుంబ మిత్రుడు పీర్ షేక్ అబ్దుల్‌ఖదీర్ జిలానీతో సంప్రదించారు. ఆయన అల్లాను వీరి కోసం ప్రార్థించాడు. అనుహ్యంగా చెల్లెలి ఆరోగ్యం కుదుటపడింది. దీనికి కృతజ్ఞతగా వారంతా ఇస్లాం మతాన్ని స్వీకరించారు. అప్పటి దాకా ఉన్న తన పేరు ఎఎస్ దిలీప్‌కుమార్‌ని అల్లా రఖా రెహమాన్‌గా మార్చుకున్నాడు.

చిన్ని చిన్ని ఆశతో... తొలి అడుగు

అసిస్టెంటుగా బయటి చిత్రాలవారితో పని చేస్తూనే రెహమాన్ తన ఇంటి వద్దనే 'పంచతన్ రికార్డ్ ఇన్' అనే స్టూడియోని ఏర్పాటు చేసుకున్నాడు. అప్పటికే యాడ్ ఫిల్మ్‌లకు సంగీతం చేయడంతో పెద్ద పెద్ద సంస్థలతో పరిచయాలతో పాటు తన సంగీతానికి సృజనాత్మకతతో మరిన్ని మెరుగులు దిద్దుకున్నాడు. అప్పుడే

'దీన్ ఇస్సై మలై' అనే పేరుతో ఒక భక్తిగీతాల ఆల్బమ్‌కి పని చేశాడు. మాల్గుడిశుభ ఈ ఆల్బమ్‌తోనే స్వరప్రవేశం చేసింది. ఇంతలోనే లియోకాఫి జింగిల్ అవార్డుల సభలో దర్శకుడు మణిరత్నం పరిచయంతో రెహమాన్ జీవితమే మహత్తరమైన మలుపు తిరిగింది.

మణిరత్నంను తన స్టూడియోకి తీసుకెళ్లి కావేరి జలాల సమస్యపై తమిళనాడు, కర్ణాటకల మధ్య చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో స్వరపర్చిన బాణీలను వినిపించాడు. అది విన్న తక్షణమే ఆయన తన తదుపరి చిత్రానికి నువ్వే సంగీత దర్శకుడివన్నారు. అలా వారి కలయిక 'రోజా'గా రూపొంది తమిళ, తెలుగు, హిందీ చిత్రసీమల్లో ఒక సంచలనం సృష్టించింది. చిన్ని చిన్ని ఆశ.. పాట పెద్ద హిట్. రెహమాన్ పేరు దేశవ్యాప్తంగా మారు మోగింది. తొలి సినిమాకే తమిళ రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉత్తమ సంగీత దర్శక అవార్డులు వరించి దిగ్గజాలనే దిమ్మెరపోయేలా చేశాడు. అప్పటి దాక రెండు దశాబ్దాలుగా తమిళ చిత్రసీమను ఏకఛత్రాధిపత్యంగా ఏలిన వ్యక్తి ఇళయరాజా. తమిళంలో పాప్ సంగీతమైనా సినీ సంగీతమైనా ఆయనే. ఏనాడూ పోటీ లేకపోవడంతో ఆయన పని నల్లేరుపై నడకలా సాగింది. కానీ పాతికేళ్ళ రెహమాన్ రంగంలోకి దిగేసరికి ఆయన పరిస్థితిలో మార్పు వచ్చింది. ఒక దశలో ఇక ఇళయరాజా పీఠం కదులుతున్నదా..? అనే అనుమానం కలిగేలా చేశాడు రెహమాన్. ఆ వెంటనే వచ్చిన 'బొంబాయి' సినిమా క్యాసెట్లు లక్షల్లో అమ్ముడయ్యాయి. రెహమాన్ మానియాతో సుభాష్‌ఘాయ్ అంతటి షోమెన్ తన 'శిఖర్' చిత్రానికి ఎంపిక చేసుకున్న లక్ష్మీకాంత్‌ప్యారేలాల్‌లను కాదని రెహమాన్‌ను తీసుకున్నాడు. గోవింద్ నిహ్లానీ వంటి క్లాసికల్ డైరెక్టర్ 'తక్షక్' సినిమాకు సంగీతం చేయమని కబురు చేశాడు. ఇలా ఒక్కటేమిటి వరుసగా బాలీవుడ్‌లోని పెద్ద ప్రొడ్యూసర్, డైరెక్టర్లు రెహమాన్ కోసం చెన్నైకి పరుగులు ప్రారంభించారు. అశోక్‌అమృతరాజ్ ఆంగ్లంలో తీసే చిత్రానికి సంగీతం చేయమని పిలిచారు కానీ మణిరత్నం తిరుదాతిరుడా (దొంగదొంగ)కుపని చేస్తున్నందున వినమ్రంగా తిరస్కరించారు. బాలీవుడ్ అంతా రెహమాన్ మయం. కేవలం పైలాపచ్చీస్ వయస్సు దాటిన రెహమాన్‌కి బాలీవుడ్ రెడ్‌కార్పెట్ పర్చింది. గేలి చేసిన నదీమ్-శ్రవణ్ ద్వయంలోని శ్రవణ్ తన స్వరం మార్చి 'ఉత్తరాది వారిని మెప్పించడంతో పాటు దక్షిణాది ప్రభావం బాగా కనిపించే జాతీయధ్వని అతని సంగీతంలో వినిపిస్తుంది' అని ప్రశంసలతో ఆకాశానికెత్తేశాడు.

పర్సనల్ టచ్

పుట్టింది	- 1967 జనవరి 6, చెన్నైలో
అసలు పేరు	- ఎ ఎస్ దిలీప్‌కుమార్
పూర్తి పేరు	- అల్లా రఖా రెహమాన్
తల్లి, తండ్రి	- కరీనాబేగం (కస్తూరి), ఆర్ కె శేఖర్
శ్రీమతి	- సైరాభాను

సంగీతం చేసిన తొలిచిత్రం - రోజా (1992)
ఇష్టపడే సంగీత దర్శకుడు - నౌషాద్, ఆర్‌డి బర్మన్, విశ్వనాథన్-రామ్మూర్తి, ఇళయరాజా. బిథోవెన్, మొజార్ట్.
ఇష్టపడే సంగీతకారులు - మాండొలిన్ శ్రీనివాస్, జగ్జీత్‌సింగ్.
సంగీతం చేసిన, చేస్తున్న చిత్రాల సంఖ్య - 108

అవార్డులు

పద్మశ్రీ(2000), రోజా(1992), మిన్సరకనవు (1996), లగాన్(2001), కన్నతిల్ ముత్తమిత్తల్(2000)లకు జాతీయ అవార్డులు.

స్లమ్‌డాగ్ మిలియనీర్‌కు గోల్డెన్‌గ్లోబ్ అవార్డు(2009), లతామంగేష్కర్ అవార్డు(2004). రోజా (1992), జెంటిల్‌మెన్ (1993), కాదలన్ (1994), బొంబాయి(1995), మిన్సర కనవు(1996), సంగమమ్(1999)లకు తమిళ ప్రభుత్వ అవార్డులు.

రోజా, జంటిల్‌మెన్, బొంబాయి, రంగీలా, ఇండియన్, మిన్సరకనవు చిత్రాలకు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు.

రెహమాన్ స్వరాలకు కనక వర్షం

జెంటిల్‌మెన్, జీన్స్, సఖి, రంగీలా, దిల్‌సే, లగాన్, తాళ్, స్వదేశ్, జోధాఅక్బర్, జానే తు యా జానే నా, గజిని వరకు రెహమాన్ స్వరమంత్రానికి దేశమే కాదు విదేశీయులూ ముగ్ధులై తలలూపి మైమర్చిపోయినవారే. రెహమాన్ పేరు వింటే చాలు సినిమా క్యాసెట్లు, సీడీలూ కోట్లలో అమ్ముడుపోయి నిర్మాతలకు కనకవర్షం కురిపిస్తున్నాయి. బిబిసి సంస్థ జనాదరణ పొందిన పాటల్ని గుర్తించేందుకు ఏడువేల పాటలు ఎంపిక చేసి 155దేశాల్లో ఓ పోల్ నిర్వహించగా టాప్‌టెన్‌లో ఛయ్య ఛయ్య (దిల్‌సే) పాటకు తొమ్మిదవ స్థానం దక్కింది. రెహమాన్ సంగీత వైదుష్యానికి ఇంతకన్నమరో కొలమానం అక్కర్లేదేమో. ఇదే పాటను ఓ అమెరికా ఛానల్ 'స్మిత్' సీరియల్ కోసం వాడుకుంది. ఇక ఇటీవల సంచలనం సృష్టించిన స్లమ్‌డాగ్ మిలియనీర్ గురించి చూద్దాం. వికాస్‌స్వరూప్ రాసిన నవలకి డోన్‌బోయల్ దర్శకత్వంలో చిత్రరూపం దాల్చింది. రెహమాన్ చేసిన సంగీతం చిత్రవిజయానికే కాక విశ్వకీర్తికే కారణమైంది. గోల్డెన్‌గ్లోబ్ అవార్డుతో పాటు ఏకంగా ఆస్కార్‌కే మూడు నామినేషన్లు సంగీతానికి రావడం రెహమాన్ ఏనాడూ ఊహించలేదు. ఎందుకంటే అవార్డులు, బహుమతుల కన్నా రెహమాన్ సంగీతంలో పర్ఫెక్షన్ ముఖ్యమని భావిస్తాడు.

పోతే తెలుగులో రెహమాన్ చేసిన చిత్రాలు అరడజను దాకానే ఉండటం గమనార్హం. సూపర్‌పోలీస్, గ్యాంగ్‌మాస్టర్, రక్షకుడు, నీ మనసునాకు తెలుసు, నాన్ స్ట్రెయిట్ చిత్రాలు కాగా దొంగాదొంగ, జెంటిల్‌మేన్, ప్రేమికుడు, ఒకేఒక్కడు, భారతీయుడు, ప్రేమదేశం, సఖీ, మనసుతో, తెనాలి, ఇద్దరు,



మెరుపుకలలు, మిస్టర్‌రోమియో, బాబా, శివాజీ వంటి డబ్బింగ్ చిత్రాలు డైరెక్ట్ సినిమాలను మించిన ఆదరణ పొందాయి.

యువతకు ఆదర్శం

1997 తొలిరోజుల్లో రెహమాన్‌కు ముంబాయిలో ఏదో అవార్డు వచ్చిందనీ, దాని ఫంక్షన్లో ప్రదానం చేస్తారని చెప్పడంతో అక్కడికి వెళ్లారు. తీరా వెళ్లాక ఆ అవార్డును వేరెవరికో ఇచ్చారు. మనస్సులో నొచ్చుకున్నా ఈ అవార్డు కన్న ఎక్కువ సంతృప్తి కలిగే సంగీతాన్ని సృష్టించాలని ఆనాడే నిర్ణయించుకున్నాడు. అలా చేసిందే యాభై ఏళ్ల సంబరాల నేపథ్యంలో రూపొందిన 'వందేమాతరం' ఆల్బమ్. సోనీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని చేసిన ఈ ఆల్బమ్ సృష్టించిన సంచలనం నేటికీ కొనసాగుతూనే ఉంది. ఒక్కసారి యువభారతాన్ని దేశభక్తి భావనతో ఊర్రూతలూగించాడు. 'వందేమాతరం, మా తుఝే సలాం' లాంటి పాటలు నేటికీ జనాదరణ పొందుతూనే ఉన్నాయి. ఒకరకంగా ఈ ఆల్బమ్ స్వేచ్ఛకు నూతన వ్యక్తీకరణగా విమర్శకుల ప్రశంసలందుకుంది. నిన్న మొన్నటి యువతరానికి ఐడల్‌గా చెప్పుకునే రెహమాన్ 'మాకన్న ఈ తరం యువత చాలా ఎక్కువ అవకాశాలున్న పరిస్థితిలో ఉన్నారు. సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి. భారతదేశంలో సమున్నత సంప్రాదాయ కళలను కాపాడి రేపటి తరానికి అందించే ప్రయత్నం చేయాలి. అప్పుడే మానవసమాజానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుంది' అంటాడు.

రెహమాన్ సిటీ ఆఫ్ బర్మింగ్ హామ్ సింఫనీని కంపోజ్ చేసిన తొలి భారతీయుడుగా ఖ్యాతి సంపాదించినా తన మూలాలు మాత్రం కర్ణాటక సంగీతంలోనే ఉన్నాయంటాడు. కొత్తగాయకులతో పాడించడం రెహమాన్‌కు ఓ అబ్సెషన్. సురేష్‌పీటర్, సాహుల్‌హమీద్, శ్రీనివాస్, శంకర్‌మహదేవన్, హేమాసర్దేశాయ్, సుఖ్‌విందర్‌సింగ్, వసుంధరాదాస్, క్లింటన్, డోమ్‌నేక్యు హరిణి వంటి గాయనీగాయకుల క్రియేటర్ రెహమానే.

రెహమాన్ సంగీతంలో రూపొందిన ఆల్బమ్‌లు, క్యాసెట్లు అన్ని కలిసి ఇప్పటివరకు పదికోట్లకుపైగా విక్రయమయినట్లు ఒక అంచనా. సున్నాతో జీవితాన్ని ప్రారంభించి అనేక సవాళ్లను అధిగమించి కేవలం తన ప్రతిభాపాటవాలతో అత్యున్నత శిఖరాలకు చేరుకున్న రెహమాన్‌కు కళాభిమానులు చేసిన పట్టాభిషేకం ఈ స్వరధారణ. ఇంత ఉన్నత శిఖరాన్ని చేరినా 'ఉత్తరాది, దక్షిణాది, తమిళం, తెలుగు, హిందీ వారు అనే మాటలు నాకు నచ్చవు. నేను భారతదేశానికి రెప్రజెంట్ చేస్తే చాలు' అంటాడు రెహమాన్. అందుకే పాశ్చాత్య స్వరస్రష్టలు బిథోవెన్, మోజార్ట్‌ల సంగీత వైభవాన్ని తన కర్ణాటక సంగీతంతో సమ్మేళనం చేసిన రెహమాన్ ఇండియన్ బిథోవెన్‌గా మనకి ఆస్కార్ తేనున్న సంతోష సమయం అతి చేరువలోనే ఉంది. ఆ ఆనందక్షణాల కోసం యావత్ భారతం ఎదురు చూస్తోంది.

✵

అభినందన మాల

దిల్‌సే చిత్రంలో రెహమాన్ 'జియా జలే' పాటను నాతో 40నిమిషాల్లో రికార్డు చేయించాడు. నేను పాటను హమ్ చేస్తుంటే ఆపకుండా ఆలపిస్తూనే ఉండండి. పాట ఎక్కడ పూర్తవుతుందో మీరేమీ పట్టించుకోనవసరం లేదు. అలా పాడుతూనే ఉండండంతే అన్నాడు. ఆ తర్వాత రెహమాన్ పాటను ఎప్పుడు రికార్డు చేశాడో నేను గమనించలేదు. రెహమాన్‌ను మెచ్చుకోవడానికి ఇంతకన్న వేరే ఏం చెప్పగలను

- లతా మంగేష్కర్

రెహమాన్‌ది కంప్యూటర్ యుగపు సంగీతం. అది డిజిటల్ సంగీతమైనా అందులో ఎంతో బుద్ధికుశలత ఉంది. అదంతా ఏదో రణగొణ ధ్వని అనుకుంటే పొరపాటే. రెహమాన్ తనదైన శ్రావ్యతపైనే దృష్టి నిలుపుతాడు. అతడు కర్ణాటక సాంప్రదాయ శైలి విడిచిపూర్తిగా పక్కకు పోవడం లేదు.

- గంగైఅమరణ్

రెహమాన్ సంగీత చక్రవర్తి. దేశంలోని అతి గొప్ప సంగీత దర్శకుల్లో ఆయన ఒకరు. భారతసంగీత కీర్తి పతాకాన్ని ఆయన అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేశారు. ఆయన అక్కడితో ఆగరు. ఆస్కార్ కూడా సొంతం చేసుకుంటారు.

- శంకర్ మహదేవన్

రెహమాన్ పాట కంపోజ్ చేసే విధానం చాలా టిపికల్‌గా ఉంటుంది. ఒక పాట ఉందంటే మొత్తం ట్యూన్‌ను ఆడ మగ సింగర్స్ చేత పూర్తిగా పాడించడమే కాక వాయిద్యకారుల చేత కూడా పూర్తి పాటకు పని చేయిస్తాడు. అలా రికార్డు అయిన పాటలో పర్మిటేషన్లు, కాంబినేషన్లు వేసుకుంటూ కట్ అండ్ పేస్ట్ పద్ధతిలో అలా పాటపై ప్రయోగాలు చేస్తూనే ఉంటాడు. సంతృప్తిగా మార్పులూ, చేర్పులు చేసిన తర్వాత మాత్రమే అసలు పాట సిద్ధమౌతుంది. అదే రెహమాన్ విజయానికి కారణం. ఇలా చేయాలనే ఆలోచన, ఓ పాటకు ఇంత సమయం వెచ్చించే తీరిక ఇప్పటి సంగీత దర్శకులకు ఉందా...?

- ఎస్పీ బాలసుబ్రమణ్యం

బాగా పేరు పడిన గొంతుకంటే ఎలాంటి అనుభవం లేని వారిచేత పాడించి మెప్పించడం రెహమాన్‌కే సాధ్యం. అతనికి సంగీతమంటే ఏంటో పూర్తిగా తెలుసు. ప్రతిభ ఎక్కడ ఉన్నా మద్రాసుకు రప్పించి గౌరవిస్తున్నాడు.

- రంజీత్‌భరత్

అతనికి నేను ఒక పాట పంపించాను. దానికి ప్రతిగా అతను ఒక ట్యూన్ ఇచ్చాడు. ఫలితంగా మంచిపాట వచ్చింది.

- ఆనంద్ భక్షి

రెహమాన్ వలే శ్రోతలకు ఏం అవసరమో అది అందించగలిగే మరో సంగీత దర్శకుడు లేదు.

- ఓపా మెహతా

సమ్‌థింగ్ స్పెషల్

మీరు కొత్తగా ఇల్లు కట్టుకున్నారా.. అయితే అందులో అలంకరణ కోసం ఏం పెడితే బాగుంటుందని ఆలోచిస్తున్నారా.. ప్లాస్టిక్‌తో తయారు చేసిన వాటితో అందం రాదనుకుంటున్నారా.. అయితే టెర్రకోట బొమ్మలు ఆ లోటును భర్తీ చేస్తాయి. దాదాపు 200 రకాలు మీ ఇంటికి కొత్త అందాన్ని తెచ్చే నేర్పరితనాన్ని చూడాలంటే చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణానికి రావాల్సిందే.. ఇక్కడి కుమ్మరి వాళ్లు శ్రమతో, పట్టుదలతో నేర్చుకున్న విద్య నేడు వారి జీవితాలకు భరోసాను.. కొత్త ఇళ్లకు అందాన్ని తెచ్చిపెడుతున్నాయి.

టెర్రకోట మట్టి బొమ్మలు అంటే చాలు అందరికీ పలమనేరు గుర్తుకొస్తుంది. ఇక్కడ బెంగుళూరుకు వెళ్లే జాతీయ రహదారి వెంబడి రకరకాల బొమ్మలు కొలువై ఉంటాయి. అవి ఎలాగుంటాయంటే ఒక్కసారి వీటిపైన చూపు పడితే పక్కకు తిప్పుకునేందుకు కుదరదు.

మట్టిబతుకుల్లో బొమ్మల వెలుగులు

అంత అందంగా వీటిని రూపొందిస్తున్నారు. కుండలు.. కూజాలు.. దొంతులు.. గాదెలు.. చిన్న చిన్న సట్లు మాత్రమే తయారు చేసే ఇక్కడి కుమ్మరుల మట్టి బతుకుల్లో కొత్త వెలుగులొచ్చాయి. వారికున్న కొద్దిపాటి నైపుణ్యానికి సానపెట్టి గృహాలకు మరింత వన్నె తెచ్చే విద్యను అభ్యసించారు. మట్టితోనే జింకలు, ఏనుగులు.. ఉద్యానవనాల్లో ఉంచే కుండీలు.. ఫ్లవర్‌వాజ్‌లు.. హాల్లో అలంకరణకోసం ఉంచే స్థంబాలు.. పెద్దపెద్ద విగ్రహాలు సైతం తయారు చేస్తున్నారు. దీప స్థంభాల్లోనే దాదాపు పది రకాలు కనువిందు చేస్తాయి. ఇలా క్రమంగా కొత్త, కొత్త రకాల డిజైన్లు నేర్చుకున్నారు. కాగితంపైన మనకు కావాల్సిన బొమ్మను గీసుకొచ్చినా అచ్చుగుద్దినట్లు అదే విధంగా మట్టితో ఆ ఆకారాన్ని దించే నేర్పరితనాన్ని అలవరుచ్చుకున్నారు. మట్టితో తయారు చేస్తారు కాబట్టి ఈ బొమ్మలకు టెర్రకోట మట్టిబొమ్మలు అని పేరొచ్చింది.

ఈ టెర్రకోట బొమ్మలకు కేవలం 27 సంవత్సరాల చరిత్ర ఉంది. అంతలోనే వీటికి విశేషమైన ప్రాచుర్యం లభించింది. 1980 వరకు పలమనేరులో ఉండే కుమ్మరి కులస్తులందరూ కుండలు, చిన్న కూజాలు, పూల తొట్టెలు, అన్నం సట్టులు తయారు చేసుకుని మైళ్ళ దూరం నడుచుకుంటూ వెళ్లి అమ్మితే రోజుకు పది రూపాయలు దొరకడమే గగనంగా ఉండేది. దీంతో వీరి బతుకుల్లో అంతా చీకటే మిగిలిపోయింది.

శభాష్ ఎల్లప్ప

ఇలాంటి పరిస్థితుల్లో.. మదనపల్లి- హార్సిలీహిల్స్ మార్గంలో అంగళ్ళు అనే గ్రామం ఉండేది. ఇక్కడ కొన్ని కొత్త రకాల బొమ్మలు తయారు చేసి అమ్మేవాళ్ళు. ఇక్కడ జీవించే రామయ్య, వెంకరమణలు ఈ బొమ్మల తయారీలో ప్రసిద్ధులు. పలమనేరులో ఉండే ఎల్లప్ప 1990లో వీరి శిష్యరికం చేశాడు. బొమ్మల తయారీలో మెలకువలు తెలుసుకున్నాడు. పలమనేరు వచ్చి బొమ్మలు తయారు చేయడం మొదలుపెట్టాడు. రోడ్డు పక్కన అమ్మకానికి పెట్టాడు. బెంగుళూరు రహదారి కావడంతో అమ్మకాలు బాగానే సాగాయి. అంత వరకు ఏ విద్యాతెలీని ఇక్కడి తోటి కుమ్మరులు ఒక్కొక్కరూ ఆయన దగ్గర శిష్యరికం చేశారు. ఇలా ఆ పట్టణంలో 40 కుటుంబాలు ఆయన దగ్గర పని నేర్చుకున్నారు. వీరంతా రోడ్డు పక్కనే ఒక్కో దుకాణాన్ని ఏర్పాటుచేసి బొమ్మలు తయారు చేసి అమ్ముతూ వచ్చారు. దీంతో ఈ రహదారి వెంబడి టెర్రకోట బొమ్మలకు ప్రసిద్ధ గాంచింది. ఇక్కడి కుమ్మరి మట్టి బతుకుల్లో కాస్త వెలుగు వచ్చినట్టయ్యింది.

అయితే..

2002 ప్రాంతంలో చిత్తూరు జిల్లాలో కరువు విలయ తాండవం చేసింది. ఈ సమయంలో మూడేళ్ళపాటు జిల్లాను కరువు వెంటాడింది. పలమనేరు ప్రాంతంలో అయితే వాన చినుకు ఒక్కటి కూడా రాలలేదు. బావులు, చెరువులు ఎండిపోయాయి. బోర్లు పని చేయడం మానేశాయి. పంటలు లేవు. పనులు దొరకడం లేదు. దీంతో పస్తులే మిగిలాయి. ప్రజల్లో నిరాశ, అసహనం పెరిగిపోయాయి. దేవతల ఆరాధనలు, కప్పల పెళ్ళిళ్ళూ వానలు కురిపించలేదు. ఈ సమయంలో కుమ్మరుల బతుకులు మెరుగవుతుంటే ఆ ఊరిలోనే కొందరికి కళ్ళు కుట్టాయి. దీంతో ఒక వదంతిని పుట్టించారు. పలమనేరు రోడ్ల పక్కన అమ్ముతున్న మట్టి బొమ్మలే ఈ కరువుకు కారణమని ప్రచారం చేశారు. ఈ వదంతి వేగంగా వ్యాపించేంది. అయితే ఈ నమ్మకానికో కారణం ఉంది. రోడ్ల పక్కన అమ్మే మట్టిబొమ్మలు చిత్తూరు జిల్లా గ్రామాల్లో పూజించే అక్క దేవతలను పోలి ఉంటాయి. చెరువు గట్ల మీద, చెట్ల కింద అక్కదేవతలుంటారు. గుర్రం, ఏనుగు, కుక్క, నక్క, ఒంటె వంటి బొమ్మలు మట్టితో చేసి పెట్టి పూజిస్తారు. సోమల సమీపంలోని గట్లువారి పల్లెలో అయితే అక్కగార్లకు ఏడేళ్ళకోసారి భారీ ఉత్సవాలు జరుగుతాయి. వెయ్యి అక్కదేవతల బొమ్మలు ఇక్కడ ఒకేసారి కొలువవుతాయి. పచ్చనిచెట్ల నీడన ఉండాల్సిన అక్క దేవతలను రోడ్ల పక్కన ఎండలో ఉంచారని, అక్క దేవతల ఆగ్రహం వల్లే పలమనేరులో వానలు కురవడం లేదని జనంలో ప్రచారం ఎక్కువయ్యింది. ఈ నమ్మకం ఆగ్రహమై కట్టలు తెంచుకుంది. బొమ్మలు తయారుచేసేవాళ్ల దగ్గరకెళ్లి హెచ్చరించారు. 'పగలగొడతాం. ధ్వంసం చేస్తాం' అంటూ భయపెట్టారు. బొమ్మలే బతుకైన వాళ్ళు వణికిపోయారు. రెవెన్యూ అధికారుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అంతేకాకుండా అ సమయంలోనే తొలకరి జల్లులు కురిశాయి. జనం శాంతించారు. బొమ్మల వాళ్ల భయాలు తొలగిపోయాయి.

నానాటికీ పెరుగుతున్న ఆదరణ

ఫ్లవర్‌పాట్స్, గార్డెన్ షోకర్టన్స్, వివిధ రకాల నెమళ్ళు, గుర్రాలు, జింకలు, ఏనుగులు, ఒంటెలు, కూజాలు, దీప స్థంభాలు, షోకేస్‌లో ఉపయోగించే బొమ్మలు, టెలిఫోన్ స్టాండ్లు, ఇలా 200 రకాల బొమ్మలు కనుల విందు చేస్తాయి. ఇంత అందంగా ఉండడం.. ధర 30 రూపాయల నుండి 500 రూపాయలలోపే లభించడంతో అనతి కాలంలోనే వీటికి వివిధ రాష్ట్రాల్లో మంచి ఆదరణ లభించింది. ఎక్కువగా ముంబయి, కలకత్తా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో విశేష ఆదరణ లభిస్తోంది. ఇక్కడి నుండే బొమ్మలు ఎగుమతి అవుతున్నాయి.

- సి.ఎస్. ప్రసాద్, చిత్తూరు.

క్రైమ్ కథ

అంధురాలి గురి

యర్నాగుల సుధాకరరావు

> ఆమె నాగదిలో చాలాచిన్న కెమెరాలు ఏర్పాటుచేసి, ఆనలుగురుతో ఈగదిలో నేను మాట్లాడితే చాలు వారు వీడియో ఆడియోలోకి వచ్చేస్తారు. దాంతో వారి పనిపట్టవచ్చు అని ప్లాన్ చేసింది. ఆనలుగురు ఒకరాత్రి నాతోఫోన్‌లో మాట్లాడారు. సాయంత్రం పోలీసులువచ్చి నీతో ఏమిమాట్లాడారు అని అడిగారు.

కోర్టు బోనులో నిలబడిన అంధురాలు ముప్పయ్‌మూడేళ్ల జ్యోతిని చూసి జడ్జి పెదవి విరిచాడు."ఈమె హత్యకేసులో ప్రథమసాక్షి. బావుంది పోలీసులతీరు. హాస్టల్‌లో అమ్మాయి కిడ్నాప్ ఆతరువాత హత్య జరిగితే మీకు సాక్షులను వెతికిపట్టుకోవడానికి ఈఅంధురాలు తప్పితే వేరెవ్వరూ దొరకలేదా? ఇలా అయితే కేసు ఏవిధంగా కొలిక్కివస్తుంది. చట్టానికి కళ్లు ముఖ్యం. చూసిచెప్పేసాక్ష్యంకు ఉన్నవిలువ ఏదో చెప్పడానికి ఉండదు. ఇప్పుడు ఈమె ఏమిచెబుతుంది. ఏదో గుర్తుకుతెచ్చుకుని చెప్పలేదు కదా!"అని పోలీసులను నిలదీశాడు.

"సార్ నేను పుట్టుగుడ్డినికాను. నాకు కొన్నేళ్లక్రితం నారెండుకళ్లు చూపును కోల్పోయాయి. నేను చదువుకున్నదాన్ని. నేను చెవులతో విన్నది కళ్లతో చూసినదానికంటే ఎక్కువే. నాకున్న ఆధారం నాభవనం, లేడీస్ హాస్టల్‌కు అద్దెకిచ్చాను. ఆవచ్చిన అద్దెతో నాజీవనం సాగుతోంది. నాగుడ్డికళ్ల ముందే ఒకఅమ్మాయిని ఎత్తుకుపోయారు దుండగలు. నేను వారిగొంతులు వింటే చెప్పగలను. ఆగొంతులు పోల్చుకోగలను. అప్పటిమాటలు ఇప్పటికి నాచెవుల్లో గింగు రుమంటున్నాయి" బోనులో నిలబడి కోర్టుహాలంతా విన్పించేలా చెప్పింది.

జడ్జికి ఒకింతనమ్మకం ఏర్పడింది. ఆమెవైపు తీక్షణంగాచూసి"నీకు చెప్పి మరీ కిడ్నాప్‌చేశారా?"

"సార్ ఎగ్జామ్‌చేస్తే నాఅంధత్వంలో ఉన్న గురి ఏమిటో మీముందు పెడతాను.నాకెదురుబోనులో నిలబెట్టబడిన నిందితులు నలుగురు వారిని పోలీస్ పేరేడ్‌లో పట్టిచ్చింది నేనే. కళ్లులేనివారికి ఉన్న గురి కళ్లున్నవారికి ఉండదు. పైగా నేను ఒకింతచురుకైనదాన్ని. నాచదువులోకూడానేను ప్రథమశ్రేణిలో ఉండేదాన్ని". ఆమె మాటలకు కోర్టులో ఉన్నవారంతా విని ఆశ్చర్యపోయారు.

"పోలీస్‌పెరేడ్ (అనుమానంతో తీసుకుని రాబడిన వారిని సాక్షుల ముందు నిలబెట్టి నిందితులా కాదా అని పరిశీలిస్తారు)లో నీవెలా పట్టుకున్నావు" జడ్జి ఆమెను ప్రశ్నించాడు.

"సార్ ఆరోజు రాత్రి నేను రోజా అనే అమ్మాయి మాత్రమే హాస్టల్‌లో ఉన్నాం. మిగిలినవారంతా సెలవులకు వాళ్ల ఊళ్లువెళ్లిపోయారు. రోజా అనాథ. ఆమెకు ప్రయివేట్‌ఉద్యోగం ఉన్నందున మాఉమెన్ వర్కింగ్‌హాస్టల్‌లో ఉంటోంది. మంచిపిల్ల.. ఆరోజు రాత్రి పాతజీపులో నలుగురు వచ్చారు."

"జ్యోతీ నీవు పాతజీపు అని ఎలాచెప్పగలవు? ఎలాసాధ్యం నీహాస్టల్‌లో ఉంటే నేరుగా జీపు నీవద్దకు రాలేదు కదా ఎక్కడో రోడ్డుమీద ఆపి కదా దుండగులు వచ్చేది. పైగా నలుగురు అని ఎలా చెప్పగలవు"

"అవునుసార్ ఆజీపుశబ్దం నేను వినలేదు. దుండగులు వచ్చి పాత జీపును పాత ఇనుముకొనేవాడికి అమ్మితేపోలా ఎందుకురా ఇంకా దాన్ని రోడ్డుమీదతిప్పుతావు అని వీరిలో ఒకడు పేలాడు.ఇక ఇక్కడే మీరు బూట్లు వేసుకున్నవారిని నాముందు ఒకసారి ఒక్కడ్ని మరొసారి ముగ్గుర్ని ఇంకోసారి పదిమందిని నడవమనండి ఒక్కక్షణంలో ఎంతమంది అనేది చెప్పగలను." జ్యోతి చెబుతుంటే కోర్టునిశ్శబ్దంగా మారిపోయింది.

వెంటనే ఆమెముందు ఆరుగురు బూట్లు వేసుకున్నవారు టకటకమని శబ్దం చేసుకుంటూ నడిచారు. ఆమెబోనులో నిలుచుని చెవులు రిక్కించి కళ్లుస్థిరంగా నిలిపి "సార్ ఆరుగురునడిచారు. ఒకడు కావాలని ఒకకాలితో కుంటుకుంటూ నడుస్తున్నాడు."

ఆమె మాటలకు అందరూ అంతులేని ఆశ్చర్యానికి గురయ్యారు.

ఆమెచెప్పేదానికి ఇక అడ్డుపడరాదన్నట్లుగానే జడ్జి ఆమెకు చెప్పవ ల్సింది చెప్పమన్నాడు.

"సార్ ఆరోజు రాత్రి రోజా గదిలోకి నేరుగా వెళ్లి ఆమెను ఎత్తుకుని నాముందుకు వచ్చారు.అప్పుడు ఆమెగిలగిలలాడుతోంది.ఆమె అంతకు ముందు పనిచేసిన కాల్‌సెంటర్‌లో యజమానిపైపెట్టబడ్డ రెండుకేసుల్లో ఈమె ప్రధానసాక్షి ఈమె. అతడు చెప్పమన్నట్టు కోర్టులో చెప్పడానికి వెనుకాడుతోందని ఇలా గూండాలను పంపాడు.నేనుఅడ్డుకున్నాను.

"ఏమే గుడ్డిదానా నీకెంత ధైర్యం కళ్లు లేకపోయినా నీలోరోషం ఉంది. మేమెలా నిలబడ్డామో ఊహించేశక్తి ఉంది.కనుకనే మాపై చేతులువేసి ఆపగలుగుతున్నావు."అని ఒకడు నాపెదవి పిండివదిలాడు. పగిలినంతగా విలవిలలాడిపోయాను. మరొకడు నాతలపట్టుకుని నెట్టాడు. గోడకు కొట్టుకుని పడ్డాను.రోజా అరవకుండా ఆమెను నోటికి మరోగూండా గట్టిగా అరచేతిని అదిమిపట్టి ఎత్తుకెళ్లాడు. నేను తడుముకుంటూ వెళ్లి పోలీసులకు ఫోన్‌చేద్దామని ప్రయత్నించాను. అప్పటికే వైర్లుకోసేసినందున ఫోన్‌పనిచేయలేదు. అరిచి పిలిచినా అక్కడికి ఎవరూరాలేదు. తెంచేసిన ఫోన్ వైర్లును తడుముకుంటూ కలిపేసరికి రెండుగంటలుపట్టింది. అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేశాను. వారు వెతికి పట్టుకుంటామని చెప్పారు. ఆతరువాత రెండురోజులకు రోజా శవమైతేలింది."

"సరే, ఇప్పుడు వీరేనని ఎలాచెప్పగలవు. నీ పెదవిపగిలేలా పిండినవాడిచే మరల అలా చేసేక గుర్తుపట్టావా?"అక్కడేఉన్న గూండాల తరుపున వాదించే లాయర్ అడిగాడు.

"సార్ తప్పుచేసేవాడు తప్పకుండా కొన్ని ఆనవాళ్లు తనకు తెలియకుండానే వదిలిపోతుంటాడు. అలానే వదిలేశారు మీరు వారి తరుపున వాదిస్తున్నారు. మీరు అడిగినదానికి ఇప్పుడు చెబుతాను.

"ఈనలుగురు పనిగట్టుకుని రోజాను చంపాక నాతో ఫోన్‌లో మాట్లాడి హెచ్చరించారు. పోలీసులు నన్నేం అడిగినా తెలియదనే చెప్పమన్నారు. కాకుంటే నీకు దానికి పట్టినగతే పడుతుంది అనిచెప్పారు. నేను వారితో మాట్లాడితే భయపడేలా నటించాను. అప్పుడు వారు నన్నుమరింతగా భయపెట్టారు. జ్యోతికి ఒకఫ్రెండుంది ఆమె ఉత్తరాదినుంచి వచ్చి డిజిటల్‌స్టూడియోలో పనిచేస్తుంది. ఆమెకు చెప్పాను. ఎలాగైనాఆనలుగురిని చట్టంచట్రంలో నిలపాలి. ఆమె నాగదిలో చాలాచిన్న కెమెరాలు ఏర్పాటుచేసి, ఆనలుగురుతో ఈగదిలో నేనుమాట్లాడితేచాలు వారు వీడియోఆడియోలోకి వచ్చేస్తారు. దాంతో వారి పనిపట్టవచ్చు అని ప్లాన్ చేసింది. ఆనలుగురు ఒకరాత్రి నాతోఫోన్‌లో మాట్లాడారు. సాయంత్రం పోలీసులువచ్చి నీతో ఏమిమాట్లాడారు అని అడిగారు. అప్పుడు ఇలాఫోన్‌లో మాట్లాడితే మీరు నేను చెప్పకపోయినా దొరికిపోతారు. మీరు నన్నుగోడకు కొట్టుకునేలా తోసేశారు. బొప్పికట్టి తలనొప్పితో మంచం దిగలేకపోతున్నాను. మీరు ఇక్కడికేరండి మాట్లాడుదాం అని నమ్మబలికాను. వారు భయపడుతూనే వచ్చారు. ముగ్గురు నాగదిలో మంతనాలు ఆడుతుంటే ఒకడు బయట కాపలాగా ఉన్నాడు. వారు నాకు పోలీసులు అడిగితే 'కళ్లు లేనందున చూడలేకపోయాను' అని చెప్పి తప్పించుకో అని చెప్పారు. నేను సరేనన్నాను. ముగ్గురు బయటికి వెళ్లిపోతే నాల్గవవాడు నాపెదవి పిండేసిన వాడు వచ్చి ఈకేసు ఎలాగూ నీరుగారిపోతుంది. నీతో నన్ను ఉండనీయ్ ఇద్దరంకలిసి ఈహోమ్ నడుపుకుందామన్నాడు. తొలుత ఆశ్చర్యపోయినా వాడితో కేసు నీరుగారిపోతే అప్పుడు మాట్లాడదాం అని చెప్పాను. బయటి నుంచి "ఆ కబోదితో ఏమిట్రా వచ్చేయ్ ఇక్కడ ఉండడం చాలాప్రమాదం. ఆమె బయటికిరాలేదు కనుక రాకతప్పింది కాదు" అనిచెప్పి తీసుకుపోయారు. ఆవెంటనే నేను ఈనలుగురి వివరాలు పోలీసులకు పేరేడ్‌లోచెప్పాను. మీకు అప్పుడుతీసిన వీడియో సమర్పిస్తున్నాను" అని అప్పగించి ఏకధాటిగా చెప్పినందున వాటర్‌బాటిల్‌తో నీళ్లు తాగింది.

బోనులో నిలబడున్న నలుగురు గూండాలు బిక్కచచ్చిపోయారు.

❋

విజ్ఞాన వీచిక

చాపలా చుట్టుకునే స్క్రీన్లు రానున్నాయోచ్

డా॥ కాకర్లమూడి విజయ్



గత కొన్ని సంవత్సరాలలో టీవీ స్క్రీన్లు, కంప్యూటర్, లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ల స్క్రీన్లు పల్చగా, పెద్దగా, మరింత మెరుగ్గా మారిపోయాయి. త్వరలో అవి ఇంకా పల్చగా మారునున్నాయి. ఎంత పల్చగానంటే, వాటిని ఎంచక్కా మడవచ్చు! దాదాపు కాగితంలాగా వుండబోయే ఈ అతి పల్చటి స్క్రీన్లు వార్తా పత్రిక చదవడానికీ, బొమ్మలు చూడటానికీ కూడా వాడుకోవచ్చు. బహుశ వార్తాపత్రికలు, పుస్తకాలలాగే వీటిని భారీ సంఖ్యలో ఉత్పత్తి చేయవచ్చు.

కంప్యూటర్ రంగంలో పేరెన్నికగన్న హెచ్‌పి లాబ్స్ ఒక కొత్త తరహా ప్రింటింగ్ ప్రక్రియని రూపొందించింది. అలాగే మరో కొత్త తరహా ఎలక్ట్రానిక్ ఇంక్ ఈ-ఇంక్ కూడా తయారైంది. ఈ రెండు సాంకేతిక అంశాలు కూడి, డ్యూపంట్ సంస్థ రూపొందించిన ప్రత్యేక ప్లాస్టిక్ షీట్లపై ముద్రించడం వీలౌతుంది.

ఈ విధంగా తయారైన స్క్రీన్లు అతి తేలికగా వుండటమే కాకుండా సాధారణంగా ఎల్‌సిడి (లిక్విడ్ క్రిస్టల్ డిస్ప్లే)లు తీసుకునే విద్యుత్ కంటే చాలా తక్కువ వినియోగిస్తాయి. ఈ మొత్తం పరిశోధనకి అమెరికా సైన్యం నిధులు సమకూర్చింది. కాబట్టి ఈ అతిపల్చటి స్క్రీన్లు వాడే ఛాన్స్ కూడా అమెరికా సైన్యానికే దక్కవచ్చు. మ్యాపుల వంటివి ఇకపై సునాయాసంగా తీసుకెళ్లవచ్చు- మోసుకెళ్ళకుండా.

మామూలు ఎల్‌సిడిలు ఖర్చుతో కూడుకున్నవి. అవి రెండు గాజుపలకల మధ్య అమర్చబడతాయి. కానీ తాజాగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రో ఫోరెటిక్ డిస్ప్లేలు తేలికగా, అనువుగా వుంటాయి. పైగా ఈ కొత్త స్క్రీన్లు మామూలు పుస్తకాల పేజీలలాగా వేలితో తిప్పుకునే వీలు కలిగివుంటాయి.

ప్రస్తుతానికి ఈ రకం డిస్ప్లేలు లభ్యమవుతున్నాయి. కానీ అవి ఎల్‌సిడిల లాగా గాజు పలకలపై అమర్చివున్నాయి. సోనీ సంస్థ 'రీడర్' అమెజాన్ సంస్థ 'కిండిల్' వంటివి మార్కెట్లో ఉన్నాయి. ప్లాస్టిక్ లాజిక్ అనే సంస్థ ఇప్పుడు ఏడు మిల్లీమీటర్ల మందం గల ప్లాస్టిక్ షీట్‌పై వారపత్రిక సైజులో ఇటువంటి స్క్రీన్ రీడర్‌ను తెస్తోంది. వ్యాపారస్థుల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ రీడర్‌లో వాళ్ల లావాదేవీలు, ప్రెజెంటేషన్లు, చార్టులు, అకౌంట్లు వంటి వివరాలన్నీ నిక్షిప్తమై వుంటాయి. పైగా వాళ్ళు చదువుతూ ఏదైనా అండర్‌లైన్ చేసుకోవాలనుకున్నా ప్రత్యేకంగా సూచించాలనుకున్నా టచ్ స్క్రీన్ సౌలభ్యంతో సాధ్యమౌతుంది. అయితే ఇప్పటివరకూ కేవలం తెలుపు నలుపు రంగుల్లో మాత్రమే ప్రింటింగ్ జరుగుతోంది. కాని అన్నిరంగుల్లోనూ రావడం ఎంతసేపు? రాబోయే రోజుల్లో కావలసిన సమాచారాన్ని ఫోన్లోకి డౌన్‌లోడ్ చేసుకుని, దాన్ని ఫ్లెక్సిబుల్ స్క్రీన్ పైకి మార్చుకుని ఆనందంగా చదువుకోవచ్చు. లేదా వైర్‌లెస్ వర్చువల్ కీబోర్డుతో దానిపైన టైప్ చేసుకోనూవచ్చు!

విజ్ఞానం అనూహ్యమైన వేగంతోనే కాకుండా అనూహ్యమైన దిశల్లోకూడా విస్తరిస్తోంది.

ఇ-ఇంకులో సూక్ష్మాతిసూక్ష్మమైన కాప్సూల్సు మిలియన్ల కొద్దీ వుంటాయి. అవి ఒక వైపు పాజిటివ్ (తెలుపు) గానూ మరోవైపు నెగెటివ్ (నలుపు) గానూ వుంటాయి. విద్యుత్ ప్రవహించగానే తెలుపువన్నీ ఒక క్రమంలో అమర్చబడతాయి. ఈ-ఇంకు ద్వారా ప్లాస్టిక్‌పై ప్రింటు చేసి, దానిని ఒక సర్క్యూట్‌కి అనుసంధానం చేస్తారు. ఆ సర్క్యూట్‌ను మనం నియంత్రించవచ్చు. ఇలాంటి టెక్నాలజీ వల్ల ఈ-ఇంకుతో వస్త్రాలపై, కాగితాలపై కూడా ప్రింటింగ్ చేయవచ్చు.

మరి ఎలక్ట్రానిక్ పేపర్ టెక్నాలజీతోపాటు కొత్తరకం డిస్‌ప్లే కూడా తోడైతే భవిష్యత్తులో ఎటువంటి అద్భుతాలు రానున్నాయో. ఈ రకం డిసేప్లేల కోసం ఇంకా ఎక్కువ కాలం ఆగవలసిన పనికూడా లేదు. మరో రెండేళ్లలో అమెరికా సైన్యం వీటిని ప్రయోగాత్మకంగా పరీక్షిస్తుంది. ఇక అపై మరో ఏడాదిలో అనేక రూపాలలో ఇవి మార్కెట్లోకి వస్తాయి.

✵

ఈ విధంగా తయారైన స్క్రీన్లు అతి తేలికగా వుండటమే కాకుండా సాధారణంగా ఎల్‌సిడి (లిక్విడ్ క్రిస్టల్ డిస్ప్లే)లు తీసుకునే విద్యుత్ కంటే చాలా తక్కువ వినియోగిస్తాయి. ఈ మొత్తం పరిశోధనకి అమెరికా సైన్యం నిధులు సమకూర్చింది. కాబట్టి ఈ అతిపల్చటి స్క్రీన్లు వాడే ఛాన్స్ కూడా అమెరికా సైన్యానికే దక్కవచ్చు.





యువ కవులకు అక్షర కానుక

కొత్త పుస్తకాలు



కల్పన
సంపాదకులు: అనిశెట్టి సుబ్బారావు, అవసరాల సూర్యారావు, బెల్లంకొండ రామదాసు, రెంటాల గోపాలకృష్ణ:
పేజీలు: 270- వెల: 100 రూ.
ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్. అన్ని విశాలాంధ్ర బ్రాంచీలు.

అభ్యుదయ సాహిత్య ప్రస్థానంలో గత ఉద్యమాల శతాబ్దపు ఐదవదశకానికి ముందరి బలమైన కవితా పాదముద్రలీ "కల్పన". గతంలో భావ కవితా సంకలనం "వైతాళికులు" 1935లో ముద్దుకృష్ణ తెచ్చారు. అభ్యుదయ ఆధునికతతో ఈ "కల్పన"ను అనిసెట్టి అవసరాల, బెల్లంకొండ, రెంటాల సంకలనం చేశారు. 1938లో గద్దెలింగయ్యగారు విప్లవ కవితా సంపుటి ''కాంతిగీతాలు'' ఆదర్శగ్రంథ మండలి ద్వారా వెలువరించారు. సాహిత్య పోరాటాల నేపథ్యంలో సాగిన ఈ "కల్పన" తెలంగాణా సాయుధ పోరాట అమరవీరుల గాథల నిర్మాత పోరాటగగనాన ఎర్రజెండాలు ఎగరేసిన అభ్యుదయ సాహిత్యసేనాని కామ్రేడ్ గంగినేని వెంకటేశ్వరరావు, గీతాదేవి గార్లకు అంకితం ఇవ్వబడిన ఈ సంకలనం 'చేతన సాహితి' రూపకల్పన. 1953 చేతన సాహితి తరపున విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించిన తొలి ప్రచురణకు ఇది మలి ప్రచురణ సాహితీ వెన్నెల కురిపించే సి.పి కృష్ణారావు " ఎంత మంచి పని" అంటూ అభిప్రాయం రాశారు. వారు అన్నట్లుగానే "కల్పన" కవితాసంకలనం ఆధునికతకూ, అభ్యుదయానికీ విప్లవభావాలకీ, సింహద్వారం వంటిది. ఈ సంకలనంలో దాదాపు అన్ని కవితలూ యువ కవులకు మార్గదర్శకాలే! మహాకవి శ్రీశ్రీ (పేజీ-1,7,29,40,60,61,195) కవితలతో ఆరంభమై, గురజాడ అప్పారావు పూర్ణమ్మ, (పేజీ 265) దేశభక్తి (పేజీ 269)తో సంకలనం సమాప్తమవుతుంది. శిష్టా ఉమామహేశ్వరరావు, శ్రీరంగం నారాయణబాబు, పురిపండా అప్పలస్వామి, పట్టాభి, సంపత్, పాలగుమ్మి పద్మరాజు, జలసూత్రం రుక్మిణీ నాథశాస్త్రి, బి.వి సింగరాచార్య, దేశరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, అనిశెట్టి సుబ్బారావు, కుందుర్తి ఆంజనేయులు, బాలగంగాధర తిలక్, తెన్నేటిసూరి పోలూరి ఆంజనేయప్రసాద్, సుంకర సత్యనారాయణ, ప్రయాగ కోదండ రామశాస్త్రి, చాగంటి సోమయాజులు, కరుణశ్రీ, తుమ్మల వెంకట్రామయ్య, అవసరాల సూర్యారావు, వేములపల్లి శ్రీ కృష్ణ, విద్వాన్ విశ్వం, అవంత్స సోమసుందర్, కొనకళ్ళ వెంకటరత్నం, ఆరుద్ర, అజంతా, నార్ల చిరంజీవి, పులుల శివయ్య, మాచిరాజు దేవి ప్రసాద్, దాశరథి, ఆలూరి బైరాగి రాంషా, పూంషా. డా॥ సి. నారాయణరెడ్డి, రెంటాల గోపాలకృష్ణ, కె.వి రమణారెడ్డి, గంగినేని, దేవులపల్లి కృష్ణ శాస్త్రి, శశాంక, తాపీ ధర్మారావు, సి.వి కృష్ణారావు, బాధర్, గిడుతూరి సూర్యం, అడవి బాపిరాజు, నార్ల, మసూనా వట్టికొండ విశాలాక్షి, మల్లవరపు విశ్వేశ్వరరావు, పిలకా గణపతిశాస్త్రి లాంటి ఉద్దండులైన కవి శ్రేష్ఠుల కవితలు, పాటలు, గీతాలు ఈ సంకలనంలో ఉన్నాయి. చిరకాలం నుండి ఎదురుచూస్తున్న పాఠకులకు ముఖ్యంగా యువకవులకు అపురూప అక్షర కానుక ఈ "కల్పన".

-తంగిరాల

మంచి నాటికలు



ముని సుందరం సాంఘిక రూపకాలు
రచన:- మునిసుందరం
పేజీలు: 188 వెల 180 /-రూ.
ప్రతులకు : 5 లక్ష్మీరాజ్యం, 10-3-190 ఏ-2 తిరుపతి -1. ఫో: 2220768.

నాటక హృదయం తెలిసిన మునిసుందరం కలంలోంచి జాలువారిన సాంఘిక రూపకాల్లోని జనతాక్లబ్ (పేజీ 2-1-34), ఇది కథ కాదు (పేజీ 35-64), సింగారం (పేజీ65-88), నిజం కాటేసింది (165-180) (ఈ పేరుతో ఆత్రేయకూడా నాటకం రాశారు-ఎంతో ప్రఖ్యాతినొందిది ఆ నాటకం), ఆత్మఘోష -పేజీ 181-181-188) అనే 8 నాటకాల ప్రచురించారు ఈ గ్రంథంలో. ఔత్సాహికులు చక్కగా ఓ వారం పాటు ప్రదర్శించుకోవచ్చు... ఈ సంపుటికి నాటకకర్త విమర్శకులు, పరిశోధకులు, డా॥ గండవరం సుబ్బరామిరెడ్డి పీఠిక రాశారు. అట్ట వెనుక డా॥ మిక్కిలినేని, డా॥ కొవ్వపాటి గంగాధరరావు, డా॥ బి. వెంకటేశ్వరరావు, డా॥ తిమ్మావజ్జల కోదండరామయ్య, డా॥ మధురాంతకం రాజారాం లాంటి నాటకరంగ పెద్దలు, నిపుణులు ... తమ అభిప్రాయాలు, అభినందనలు రాశారు. రాయలసీమ నాటకరంగం.. అనగానే మనకు ముందుగా "సురభి" వనారస గోవిందరావు, ఆవేటిపూర్ణిమ, టి.జి కమలా దేవి, అల్లాబక్ష్ రొద్దం రాజారావు గుర్తుకు వస్తారు. అలాగే సాహిత్యరంగంలో విద్వాన్ విశ్వం గడియారం పుట్టపర్తి నారాయణాచార్యులు, కట్టమంచి రామలింగారెడ్డి, ఆర్. ఎస్. సుదర్శనం, రాచమల్లు రామచంద్రారెడ్డి(రా.రా.), రాళ్ళపల్లి అనుత కృష్ణశర్మ, మధురాంతకం, పులికంటి, మేడసాని, శైలకుమార్ లాంటి వారు గుర్తుకొస్తారు... సీమ ఖ్యాతిని పైవారిలాగే ఇనుమడింపజేస్తున్న నాటకకర్త ఎస్. మునిసుందరం. దాదాపు 25 నాటికలు-నాటకాలు రాసిన వీరు 1968లో "చరిత్రలో చినిగినపుట" నుండి 1983 రాసిన నాటిక "ఏ వెలుగులకీ ప్రస్థానం" దాకా అనేకం రాశారు. "చారిత్రక పౌరాణిక, సాంఘిక, రేడియో నాటికలు రాశారు. చిత్తూరు ఆర్ట్ లవర్స్ అసోసియేషన్ వారు వీటిని ప్రథమంగా ప్రోత్సహించారు. వ్యవస్థ స్వరూపాన్ని మార్చే బాధ్యత మనదే అని "జనతా క్లబ్" నాటిక చెబుతుంది. విఫల ప్రేమ- పర్యవసానంతో సాగే "ఇది కథ కాదు" నాటిక సాగుతుంది... అసంఘటిత కార్మికవర్గం కథలాగే సాగిన "సింగారం" నాటిక విషాదంతో ముగుస్తుంది. సింగారం బాల వితంతువు- తమ్ముడి టీ దుకాణంలో తాను పని చేస్తుంది-లోకుల మాటలు పట్టించుకొని అక్కను గోపాలం తిట్టడం... ఆమె ఆత్మహత్య చేసుకోవడం- కథ. ఫలించని ప్రేమను ఇతివృత్తంగా చేసుకొని రూపొందించింది "శిధిలాలు" నాటిక.

12వ ఏటనే నారాయణరావు రాసిన "అచ్చి" నాటకంలో "అచ్చి" పాత్ర ద్వారా నాటకరంగంలో ముని సుందరం ప్రకాశించారు. గరికపాటి రాజారావు గారి పరిచయంతో రచయితగా (1957) ఎదిగి పేరు ప్రఖ్యాతులొంది మంచి నాటికలు అందించారు. కవి అభినందనీయులు.

-చక్రవర్తి

వేళ్లాడే పే...ద్ద పూల బుట్ట

ఏం...ట...లా చూస్తుండిపోయారు! అయినా ఇంత పెద్ద పూల బుట్టను చూశాక అలా వుండిపోవడం సహజమేలే. ఇంతకీ ఇది ఎక్కడిదనుకుంటున్నారు? ఉత్తర అమెరికాలో ని ఇండిగా హోటల్ ముందు భాగంలో. అదీ భూమికి పాతిక అడుగుల ఎత్తున. మరో తమాషా ఏంటంటే దీన్ని అనేకమంది ఇంజనీర్లు, తోటమాలులు, డిజైనర్లు మూడు వారాల పాటు చమటోడ్చిమరీ రూపొందించారు. 250 కేజీలకు పైగా బరువున్న ఈ పూలబుట్టలో మొత్తం వంద రకాల మొక్కలు, పూలు వున్నాయి. బాబిలోనియాలోని వేళ్లాడే వనం స్ఫూర్తితోనే దీన్ని రూపొందించినట్లు హోటల్ యాజమాన్యం చెప్తోంది. అన్నట్టు ప్రపంచంలోకెల్లా అతిపెద్ద వేళ్లాడే పూల బుట్ట ఇదే.



ఎంత పెద్ద పజిలో!

మామూలుగా పజిళ్లంటే దిన, వార, మాస పత్రికల్లో కనిపిస్తుంటాయి. అంతకుమించిన ఆలోచన మనకు స్ఫురించదుకూడా. కానీ వంద అడుగుల పేద్ద పజిల్ ఒకటి వుందంటే నమ్ముతారా! అదీ ఉక్రెయిన్‌లో. తమాషా ఏంటంటే....ఇది ఒక పేద్ద భవనం మీద వుంది. 19 అడ్డ గళ్లు, 34 నిలువు గళ్లు వున్న ఈ పజిల్‌లో .... స్థానిక నగర చారిత్రక ప్రాధాన్యతకు సంబంధించిన, ముఖ్యమైన నదులను గురించిన ప్రశ్నలు వుంటాయి. ప్రతిరోజూ రాత్రిపూట సదరు ప్రశ్నల సమాధానాలను కూడా ఇస్తారు. తమ ఆన్సర్లు కరెక్టో కాదో తెలుసుకోవడానికి స్థానికులతోపాటు టూరిస్టులు కూడా ఆ ఇంటి ముందు గుమికూడతారు. హేయ్! ప్రపంచంలోకెల్లా అతి పెద్ద క్రాస్‌వాడ్ పజిల్ ఇదే.

కలం స్నేహం

ok

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీ క్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం.

అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి.

వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే

కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1,

అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: జి. శ్రీలత
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవటం
చిరునామా: జి. శ్రీలత
డాటరాఫ్ : శ్రీనివాస్
ఆరేపల్లి, మిరుదొడ్డి,
మెదక్.

పేరు: జి. రవళి
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: చదవటం, డాన్స్ చూడడం
చిరునామా: జి. రవళి
డాటరాఫ్ : జి. శ్రీనివాస్
మిరుదొడ్డి (గ్రా), మిరుదొడ్డి (మం),
మెదక్.

పేరు: ఎమ్.డి నజీర్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: క్రికెటర్ కావడం
హాబీలు: చదవడం, ఆటలాడడం
చిరునామా: ఎమ్.డి నజీర్
సన్నాఫ్ : రహిమొద్దీన్
మిరుదొడ్డి (గ్రామం),
మెదక్.

పేరు: డి. నరేష్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: ఇంజనీర్ కావటం
హాబీలు: పుస్తకాలు చదవటం, బొమ్మలు గీయటం
చిరునామా: డి. నరేష్
సన్నాఫ్ : యాదయ్య
మిరుదొడ్డి (గ్రా), మిరుదొడ్డి (మం),
మెదక్.

పేరు: కొల్లూరి మమత
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం,
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: చదవటం, ఆడటం
చిరునామా: కొల్లూరి మమత
డాటరాఫ్ : బాల్ రెడ్డి
ఆరేపల్లి (గ్రామం),
మిరుదొడ్డి (మ), మెదక్.

పేరు: వంజరి భాగ్యమ్మ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం
చిరునామా: వంజరి భాగ్యమ్మ
డాటరాఫ్ : వి. శివాజీ
మిరుదొడ్డి (గ్రామం),
మిరుదొడ్డి (మ), మెదక్.

పేరు: ఎస్. భూపతి రెడ్డి
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం
చిరునామా: ఎస్. భూపతి రెడ్డి
సన్నాఫ్ : ఎస్. రమేష్ రెడ్డి
దొంగల ధర్మారం(గ్రా),
రామాయంపేట్ (మండలం), మెదక్.

పేరు: సిహెచ్ సందీప్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం : ఇంజనీర్ కావడం
హాబీలు: చదవటం
చిరునామా: సిహెచ్ సందీప్
సన్నాఫ్ : కేశవులు
పెద్ద చెప్యాల(గ్రా),
మిరుదొడ్డి (మండలం), మెదక్.